
సోమవారం 12, జనవరి 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



చరిత్రలో నిలిచిన వడ్డే ఓబన్న పోరాటం

- సీఎం చంద్రబాబు నివాళి



జాతీయ రహదారుల నిర్మాణంలో..

## ఏపీలో సరికొత్త చరిత్ర

- బెంగలూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు
- 6 రోజుల్లో 156 లేన్ కిలోమీటర్ల రహదారి నిర్మాణం
- ఎన్‌హెచ్‌ఏఐ, నిర్మాణ సంస్థ రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు
- మిగిలిన నిర్మాణ పనులను ఇదే స్ఫూర్తితో చేపట్టాలన్న ముఖ్యమంత్రి

*జాతీయ రహదారుల నిర్మాణానికి సబంధించి రాష్ట్రంలో సరికొత్త చరిత్ర నమోదయింది. చైనా, జర్మనీ, అమెరికా కాదు.. రోడ్డు నిర్మాణంలో కొత్త రికార్డులు నెలకొల్పుతున్న కొత్త భారతదేశం ఇది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రికార్డులు నమోదు కావటం హర్షణీయం. బీకేవీ కారిడార్‌లో 156 లేన్ కిలోమీటర్లు తారు వేయడం, 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటు వేయడంతో ఒకే వారంలో నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లను సాధించినందుకు ఎన్‌హెచ్‌ఏఐ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌లకు అభినందనలు.*

*- సీఎం చంద్రబాబు నాయుడు*

## మంత్రులు, సెక్రటరీలతో నేడు సీఎం చంద్రబాబు సమావేశం

*- వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు*



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర మంత్రులు, సెక్రటరీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సమావేశం కానున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సచివాలయంలో వారితో సమావేశం అవుతారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరుకానున్నారు. జీఎస్డీపీ, 2047 విజన్‌లోని 10 సూత్రాలపై సంబంధిత అధికారులు సమావేశంలో ప్రజెంటేషన్ ఇస్తారు. అనంతరం ఆదాయార్జన, కేంద్ర ప్రాయోజిత పథకాలు, పీపీపీ విధానంలో ప్రాజెక్టులు, పెట్టుబడులు, దస్త్రాల పరిష్కారం, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అంశాలపై సీఎం సమీక్షిస్తారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, సర్వే, ఫిర్యాదుల పరిష్కారం, రిజిస్ట్రేషన్ సేవలు, బ్లాక్ చైన్ విధానంతో ప్రజల ఆస్తులకు రక్షణ వంటి వాటిపై అధికారులు, మంత్రులకు దిశానిర్దేశం చేస్తారు. అదే విధంగా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన వీబీ-జీ-రామ్ జీ పథకం పైనా మంత్రులు, అధికారులతో సీఎం చర్చిస్తారు. సమావేశం అనంతరం సాయంత్రం సంక్రాంతి పండుగకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్తారు.



## జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో పవన్‌కళ్యాణ్ ఘనత

- కత్తిసాము 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం
- భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా ప్రత్యేక స్థానం

## పవనన్న జిజ్ఞాస అద్భుతం

- మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పవనన్న జిజ్ఞాస అద్భుతం. తెలుగు వారి అభిమాన కథనాయకుడై సినీ రంగంలో బహుముఖ ప్రతిభతో పవర్ స్టార్‌గా ఎదిగారు. రాజకీయాల్లో ప్రజాభిమానం సంపాదించారు. సినిమాల్లో ప్రవేశించక ముందే మార్షల్ ఆర్ట్స్‌లో నిష్ణాతులయ్యారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఎంత విజ్ఞానం సంపాదించినా ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తి అని మంత్రి లోకేష్ కొనియాడారు.

## జలజగడాల వల్ల నష్టపోయేది తెలుగువారే

- అన్నదమ్ముల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం స్వార్థ రాజకీయమే
- విభజనచట్టం.. ట్రిబ్యునళ్ల తీర్పుల ద్వారా పరిష్కరించుకోవాలి
- 102 ప్రాజెక్టుల్ని జగన్ రద్దు చేయకపోతే ఇప్పటికే లబ్ధి జరిగేది
- గుండ్రేవులకు ప్రాధాన్యత ఇచ్చివుంటే రోజుకు 3 టీఎంసీలు వచ్చేవి
- జగన్ పాలనలో కాంట్రాక్టర్ల కోసమే తప్ప రైతుల కోసం పనులు చేయలేదు
- సీమ ప్రాజెక్టులకు జగన్ ఖర్చు చేసింది రూ.2 వేల కోట్లే.. చంద్రన్న రూ.20 వేల కోట్లు
- 2021లోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్‌ను కూటమి ప్రభుత్వం ఎలా ఆపుతుంది?
- నల్లమల సాగర్ పూర్తయితే రెండు రాష్ట్రాలకు నీటి లభ్యత పెరుగుతుంది



*రాయలసీమ లిఫ్ట్‌పై నిజాలకు పాతరేసి జగన్ నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతూ సీఎం చంద్రబాబుపై విషం చిమ్ముతున్నారు. వాస్తవానికి ఆ పథకం మొదలయింది..నిలిచిపోయింది.. రెండూ జగన్ హయాంలోనే. గతంలో చంద్రబాబు.. శ్రీశైలం రిజర్వాయర్‌లో 798 అడుగుల నుండే.. కృష్ణా వరద జలాలను రోజుకు మూడు టీఎంసీలు ఎత్తిపోసి రాయలసీమ పొలాల్లో పారించేలా ముచ్చుమర్రి ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు. జగన్‌కు నిజంగా రాయలసీమపై ప్రేమ ఉంటే ఎలాంటి వివాదాలు లేని ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ 'ముచ్చుమర్రి'ని కొనసాగించి ఉండేవారు. అయితే 'ముచ్చుమర్రి'ని యథాతథంగా చేపడితే చంద్రబాబుకు మంచిపేరు వస్తుందనే దుగ్ధతో.. అనుమతులు లేని రాయలసీమ లిఫ్ట్‌ను తెరపైకి తెచ్చారు. ఎన్జీటీ స్టే ఇవ్వటంతో 2021లోనే ఈ ప్రాజెక్ట్ ఆగిపోతే.. స్టే వెకేట్ చేయించేందుకు ఏ మాత్రం శ్రద్ధ చూపించకుండా.. నాలుగేళ్లు కాలక్షేపం చేసి..ఇప్పుడు చంద్రబాబు వల్లే ఆగిపోయిందంటూ సీమ ప్రజలను రెచ్చగొట్టేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రాజెక్ట్‌ల ముసుగులో ప్రాంతీయ చిచ్చు పెట్టి తమ దోపిడీ, పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ కపట నాటకం ఆడుతున్నారనే వాస్తవం ప్రజలకు తెలియదనుకోవటం ఆయన మూర్ఖత్వం. ఏదేమైనా జల జగడాల వల్ల అంతిమంగా రెండు రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. విభజన చట్టం.. ట్రిబ్యునళ్ల తీర్పులు, పరస్పర సహకారంతో జల వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటే ఇరు రాష్ట్రాలకూ ప్రయోజనకరం.*

## విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించం

- సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- విశాఖ పోలీసుల పనితీరుకు ప్రశంసలు
- పోలీసుల అదుపులో మహిళపై దాడి కేసు నిందితుడు
- మానసిక స్థితి సరిగ్గా లేదని ప్రాథమికంగా నిర్ధారణ
- స్పష్టమైన ఆధారాలు లేకున్నా కేసు ఛేదించిన పోలీసులు



### గోదావరి వృథా జలాలు వాడుకుంటే తప్పేంటి?

- న్యాయం మన వైపే ఉంది, గట్టిగా వాదించండి
- లీగల్ టీమ్‌తో జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు
- పోలవరం-బనకచర్ల/నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై నేడు సుప్రీంలో విచారణ



## జాతీయ రహదారుల నిర్మాణంలో..

# ఏపీలో సరికొత్త చరిత్ర

- బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు
- 6 రోజుల్లో 156 లేన్ కిలోమీటర్ల రహదారి నిర్మాణం
- ఎన్‌హెచ్‌ఏఐ, నిర్మాణ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు
- మిగిలిన నిర్మాణ పనులను ఇదే స్ఫూర్తితో చేపట్టాలన్న ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం సరికొత్త చరిత్రను సృష్టించింది. బెంగళూరు - కడప - విజయవాడ (బీకేవీ) ఎకనామిక్ కారిడార్ పనుల్లో భాగంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) నాలుగు గిన్నిస్ రికార్డులను దక్కించుకుంది. నేషనల్ హైవే అథార్టీ, కాంట్రాక్ట్ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఒకే హైవే స్ట్రెచ్‌పై ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించి రికార్డు నెలకొల్పాయి. ఈ అసాధారణ ఇంజనీరింగ్ ప్రతిభను ప్రశంసిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు, రాష్ట్ర యంత్రాంగానికి, రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ సంస్థకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### ఆరు రోజుల్లో అద్భుతం - 156 లేన్ కిలోమీటర్ల నిర్మాణం

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలోని వానవోలు - వంకరకుంట - ఓదులపల్లె సెక్షన్‌లో (ప్యాకేజీ-2, 3) ఈ రికార్డు స్థాయి పనులు జరిగాయి. ఈనెల 5వ తేదీ ఉదయం 10:07 గంటల నుండి 11వ తేదీ ఉదయం వరకు, అంటే కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే 52 కిలోమీటర్ల మేర (156 లేన్ కిలోమీటర్లు) రోడ్డు నిర్మాణాన్ని రికార్డు స్థాయిలో పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీటును నిరంతరాయంగా వేసి ఇంతకుముందున్న 84.4 లేన్ కిలోమీటర్ల నిర్మాణం చేసి ఉన్న రికార్డును బద్దలు కొట్టారు. ఇదే కాకుండా.. జనవరి 6వ తేదీన ఇదే కారిడార్‌లో రెండు గిన్నిస్ రికార్డులు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలోనే 28.896 లేన్ కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ వేయడం ద్వారా ఒక రికార్డు, అలాగే 10,655 మెట్రిక్ టన్నుల కాంక్రీటును ఉపయోగించి ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ స్థాయి ఘనతను సాధించి మరో రికార్డును నెలకొల్పారు. తాజా విజయాలతో కలిపి ఈ ఎకనామిక్ కారిడార్‌లో మొత్తం 4 గిన్నిస్ రికార్డులు నమోదైనట్లయింది.

### అత్యాధునిక యంత్రసామగ్రి - క్వాలిటీతో నిర్మాణం

ఈ రికార్డు నెలకొల్పడం కోసం 70 టిప్పర్లు, 5 హాట్ మిక్స్ ప్లాంట్లు, 17 రోలర్లు, అత్యాధునిక సెన్సార్ పేవర్లను వినియోగించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ఐఐటీ బాంబే వంటి ప్రతిష్టాత్మక సంస్థల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. ఈ ఎకనామిక్ కారిడార్ పూర్తయితే బెంగళూరు - విజయవాడ మధ్య ప్రయాణ దూరం 100 కిలోమీటర్లు, ప్రయాణ సమయం 4 గంటల మేర తగ్గనుంది. ఇదే స్ఫూర్తితో మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, కారిడార్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.

## నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**- మంత్రి లోకేష్**

*అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అన్నారు. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారని కొనియాడారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.*



## చరిత్రలో నిలిచిన వడ్డే ఓబన్న పోరాటం

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి**

అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న తెల్లదొరల అణచివేతకు ఎదురొడ్డి సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా నివాళులు అర్పించారు. ఓబన్న జయంతి సందర్భంగా ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని భావితరాలకు గుర్తు చేద్దామన్నారు.

# విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించం

- సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- విశాఖ పోలీసుల పనితీరుకు ప్రశంసలు
- పోలీసుల అదుపులో మహిళపై దాడి కేసు నిందితుడు
- మానసిక స్థితి సరిగ్గా లేదని ప్రాథమికంగా నిర్ధారణ
- స్పష్టమైన ఆధారాలు లేకున్నా కేసు ఛేదించిన పోలీసులు



అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నంలో ఓ మహిళపై జరిగిన దాడి వెనుక వాస్తవాలను ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్న విశాఖ నగర పోలీసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రెండు రోజుల క్రితం విశాఖలో విజయదుర్గ అనే మహిళపై జగదాంబ సెంటర్‌లో ఓ వ్యక్తి దాడి చేసి, దుర్భాషలాడినట్టు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణమే స్పందించిన పోలీసులు... ఈ ఘటనకు కారణమైన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే అతని మానసిక పరిస్థితి బాగోలేదని ప్రాథమిక విచారణలో తేలింది. సంఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి, వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం, నిందితుడి గురించి వివరాలు తెలియకపోయినా, కేసును ఛేదించడంపై బాధిత మహిళ సంతృప్తి వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించారని చెప్పారు. సదరు మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఆ వ్యక్తి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని నిర్ధారించుకున్నారు. అతన్ని మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు. అలాగే నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. విశాఖలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయనేందుకు ఇది నిదర్శనమంటూ పోలీసుల పనితీరును ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహిళలకు రక్షణ విషయంలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో ఉందని, భవిష్యత్‌లోనూ ఎటువంటి ఘటనలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఇదే సమయంలో ఇలాంటి ఘటనలపై రాజకీయం చేస్తూ, ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నించేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# జల జగడాల వల్ల నష్టపోయేది తెలుగువారే

- అన్నదమ్ముల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం స్వార్ధ రాజకీయమే
- విభజనచట్టం.. ట్రిబ్యునళ్ల తీర్పుల ద్వారా పరిష్కరించుకోవాలి
- 102 ప్రాజెక్టుల్ని జగన్ రద్దు చేయకపోతే ఇప్పటికే లబ్ది జరిగేది
- గుండ్రేవులకు ప్రాధాన్యత ఇచ్చివుంటే రోజుకు 3 టీఎంసీలు వచ్చేవి
- జగన్ పాలనలో కాంట్రాక్టర్ల కోసమే తప్ప రైతుల కోసం పనులు చేయలేదు
- సీమ ప్రాజెక్టులకు జగన్ ఖర్చు చేసింది రూ.2 వేల కోట్లే.. చంద్రన్న రూ.20 వేల కోట్లు
- 2021లోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్‌ను కూటమి ప్రభుత్వం ఎలా ఆపుతుంది?
- నల్లమల సాగర్ పూర్తయితే రెండు రాష్ట్రాలకు నీటి లభ్యత పెరుగుతుంది



1. జగన్ పాలనలోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్ట్‌ను కూటమి ప్రభుత్వం ఎలా ఆపివేస్తుంది? దీనిపై సైకో ముఠా చేస్తున్నది ఫేక్ ప్రచారం మాత్రమే.
2. 2021లో ఆగిపోయిన లిఫ్ట్ నిర్మాణాలకు నాలుగేళ్లల్లో అనుమతులు ఎందుకు సాధించలేకపోయారు? అనేకమార్లు జగన్ సీఎం హెూదాలో ప్రధానిని కలిశారుకదా.. ఎందుకు అనుమతులు సాధించలేదు? సొంత విషయాలకే ప్రధానిని కలిశారా?
3. తన గురువు కేసీఆర్‌ను రాయలసీమ లిఫ్ట్‌పై ఎందుకు ఒప్పించలేకపోయారు?
4. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికి కుట్ర చేసింది నిజం కాదా?
5. ప్రాజెక్ట్‌ల ముసుగులో కమీషన్లు దండుకోవడం, ప్రాంతీయ చిచ్చు పెట్టి తమ దోపిడీ, పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు కేసీఆర్, జగన్ కపట నాటకం ఆడుతున్నది వాస్తవం కాదా?
6. రాయలసీమపై అభిమానం ఉంటే ఆనాడు తగు స్థాయిలో ఎందుకు నిధులు కేటాయించలేదు? 5 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లు బడ్జెట్ ఖర్చు చేసిన జగన్ అందులో సీమ ప్రాజెక్టులకు ఇచ్చింది కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే కదా? నవ్యాంధ్రలో చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టులపై రూ.20 వేల కోట్లు ఖర్చు పెట్టింది నిజంకాదా?
7. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్, బిటి ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనుల్ని జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు(ప్రీ క్లోజర్) చేసింది? చంద్రబాబుకు పేరు వస్తుందని కదా? వివాదాలు లేని ఈ ప్రాజెక్టుల్ని రద్దు చేయడం రాయలసీమ ద్రోహంకాదా?
8. ముచ్చుమర్రి మల్టీపర్పస్ ప్రాజెక్టు. ఇది హంద్రీ–నీవా తోపాటు బనకచర్ల ద్వారా గాలేరు నగరి, కేసీ కెనాల్, తెలుగు గంగకు అనుసంధానించబడింది. పైగా 798 అడుగుల నుండి శ్రీశైలం రిజర్వాయర్ లోని సంగమేశ్వరం ప్రాంతం నుండి నీరు తీసుకునే సదుపాయం ఉంది. రాయలసీమ లిఫ్ట్‌కు కూడ నీరు తీసుకునే ప్రాంతం సంగమేశ్వరమే. మరి అలాంటప్పుడు ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణ రెడ్డి.. డీపీఆర్ ప్రకారం ముచ్చుమర్రిని పోతిరెడ్డిపాడు కెనాల్‌కు కలిపే పనులు ఎందుకు చేపట్టలేదు? దానికి అవసరమైన భూములు కూడ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆనాడు సేకరించి పెట్టి ఉన్నవి ఉపయోగపడతాయి. ముచ్చుమర్రి మొదటి దశ 13 పంపుల్ని 2017 లో చంద్రబాబు జాతికి అంకితం చేశారు. వివాదాలు లేకుండా రోజుకు 3 టీఎంసీల నీరు తోడుకునే సదుపాయం ఉన్న ముచ్చుమర్రిని పోతిరెడ్డిపాడుకు లింక్ చేసి.. నిర్మాణ పనులు చేసి ఉంటే నిజంగా సీమకు లబ్ధి జరిగేది. ఎన్జీటీ కూడా స్టే విధించేది కాదు. చంద్రబాబుకు పేరు వస్తుందని ముచ్చుమర్రిని పాడుపెట్టింది నిజం కాదా? కరెంటు బిల్లులు కూడా చెల్లించకుండా ముచ్చుమర్రి పంపుల్ని నిరుపయోగం చేసింది నిజం కాదా? ముచ్చుమర్రి లిఫ్ట్‌కు గాని, రాయలసీమ లిఫ్ట్‌కు గాని ఇన్‌టేక్ ప్రాంతం సంగమేశ్వరమే కదా.. అయినప్పుడు ఆన్ గోయింగ్ ముచ్చుమర్రిని పక్కన పెట్టి కొత్తది, వివాదంలో ఉన్న రాయలసీమ లిఫ్ట్ కు ప్రాధాన్యత ఇవ్వడం రాజకీయ లబ్ధికే కదా.
9. హంద్రీనీవా కెనాల్ 1700 క్యూసెక్కుల సామర్థ్యాన్ని 3,500 క్యూసెక్కుల సామర్థ్యానికి జగన్ ఎందుకు పెంచలేదు? 18 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం రూ.3,870 కోట్లు ఖర్చు చేసి 3,500 క్యూసెక్కులకు పెంచి కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చింది నిజం.
10. కుంగిపోయిన అలగనూరు రిజర్వాయర్ పనులకు రూ. 36 కోట్లు ఎందుకు కేటాయించలేదు? చంద్రబాబు ప్రభుత్వమే రూ.36 కోట్లు ఇచ్చింది. కడప జిల్లాకు కూడ ఉపయోగపడే అలగనూరు రిజర్వాయర్‌కు నిధులివ్వని జగన్ జన్మభూమికి వెన్నుపోటు పొడవడంకాదా?
11. కడప జిల్లాలో ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు పోయాయి. దీన్ని తిరిగి నిర్మించడానికి ఎందుకు తగు నిధులు ఇవ్వలేదు? ఇది జన్మభూమికి జగన్ వెన్నుపోటు కాదా?
12. గండికోట రిజర్వాయర్‌లో నీరున్నా కాల్వలు నిర్మించకుండా సొంత జిల్లాకి జగన్ వెన్నుపోటు పొడిచారు.
13. ప్లంజ్ పూల్‌తో శ్రీశైలం ప్రధాన డ్యాంకు ప్రమాదం ఏర్పడితే దానికి ఎందుకు నిధులు ఇవ్వలేదు? కూటమి ప్రభుత్వం దానికి రూ.203 కోట్లు ఇచ్చింది నిజం.
14. గోరుకల్లు రిజర్వాయర్‌కు రూ.55 కోట్లు, అవుకు రిజర్వాయర్ పనులకు రూ.4.5 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించింది.
15. మెయింటెనెన్స్‌కు నిధులు ఇవ్వనందున జగన్ పాలనలో తుంగభద్ర, గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయి. 2024లో తుంగభద్ర 19వ గేటు కొట్టుకుపోగా కేవలం 5 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం కొత్త గేటును అమర్చి 40 టీఎంసీల నీరు కాపాడగలిగింది.
16. భూసేకరణ చేయకుండా, అటవీశాఖ అనుమతులు తీసులేకుండా HNSS-GNSS లింక్ పేరుతో పెద్దిరెడ్డి PLR కంపెనీకి రూ.5 వేల కోట్లతో 2020లో పాలనా అనుమతి ఇచ్చారు. మట్టి పనులు చేసి రూ.1000 కోట్లు బిల్లులు చేసుకున్నారు. అలాగే ఏ అనుమతులు లేకుండా, రైతులు వ్యతిరేకిస్తున్నా ఆవులపల్లె, నేతిగుట్టపల్లె, ముదివేడు రిజర్వాయర్లను పుంగనూరు నియోజకవర్గంలోని పెద్దిరెడ్డి కంపెనీకి కట్టబెట్టారు. రూ.688 కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. వీటికి ఎన్‌జీటీ మరో రూ.100 కోట్లు జరిమానా విధించగా.. అందులో రూ.25 కోట్లు చెల్లించారు. జగన్ పాలనలో కాంట్రాక్టర్ల లబ్ధి కోసం ప్రాజెక్టులు చేపట్టారే గాని రైతుల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం కాదు. రాయలసీమపై జగన్ కార్చేది మొసలి కన్నీరు మాత్రమే.
17. జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు. విచారణల నుండి తప్పించుకోవడానికి కృష్ణా మిగులు జలాల్లో హక్కు కోరబోమని బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు లేఖ ఇచ్చి వైఎస్ రాజశేఖరరెడ్డి రాయలసీమకు తీరని నష్టం చేశారు.
18. రాయలసీమ లిఫ్ట్ పై ఎన్జీటీ స్టే విధిస్తే దానిపై జగన్ నాలుగేళ్లు కౌంటర్ అఫిడవిట్ వేయలేదు.
19. 90 శాతం సబ్సిడీతో చంద్రబాబు డ్రిప్ పథకాన్ని ప్రవేశపెట్టగా, దాన్ని రద్దు చేసి రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధికి జగన్ నష్టం చేసింది నిజంకాదా?
20. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌తో సహా నేటి రాయలసీమ ప్రాజెక్టుల్లో 80 శాతం ఎన్టీఆర్, చంద్రబాబు నిర్మించినవే. రాయలసీమ జలదాతలు ఎన్టీఆర్, చంద్రన్న. రాయలసీమ జలాల ద్రోహి జగన్.



- గురజాల మాల్యాద్రి
టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

# పేద పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పనే ధ్యేయం

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతం
- విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులు
- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఒంగోలులో పీవీఆర్ స్కూల్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

ఒంగోలు (చైతన్యరథం): పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కేంద్ర ఒంగోలులో జరుగుతున్న పీవీఆర్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో ఆదివారం మంత్రులు డా.స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్.విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం మరపురాని అనుభూతి అన్నారు. పీవీఆర్ స్కూల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. పీవీఆర్ హైస్కూల్ అభివృద్ధి చేసేందుకు సమీపంలో ప్రీమెట్రిక్ హాస్టల్ నిర్మించనున్నామన్నారు. తూర్పుపాలెంలో ఉన్న హాస్టల్ ను రూ.3.70 కోట్లతో ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ రావు సహకారంతో నిర్మిస్తున్నాం. విద్యా శాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం అందిస్తోందని మంత్రి డా. స్వామి తెలిపారు.



చైతన్యరథం



# షిరిడీలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

**- నేడు ఉదయం**

**కాకడ హారతిలో పాల్గొననున్న లోకేష్ దంపతులు**

షిరిడీ/మహారాష్ట్ర (చైతన్యరథం): శ్రీసాయినాధుని దర్శించుకునేందుకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సతీ సమేతంగా షిరిడీ చేరుకున్నారు. సోమవారం ఉదయం సాయిసన్నిధిలో నిర్వహించే కాకడ హారతిలో లోకేష్, బ్రాహ్మణి దంపతులు పాల్గొంటారు. ఆదివారం షిరిడీ చేరుకున్న లోకేష్ దంపతులకు కోపర్గావ్ ఎమ్మెల్యే, శ్రీసాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ మాజీ చైర్మన్ అశుతోష్ ఆకాశరావు కాలే, ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. మంత్రి వెంట చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తదితరులు ఉన్నారు.





















# జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో పవన్‌కళ్యాణ్ ఘనత

### కత్తిసాము 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం - భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా ప్రత్యేక స్థానం



అమరావతి(చైతన్యరథం): ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సినీ నటుడిగానే కాదు రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కో ఆర్డినేటర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, గాయకుడిగా, రాజకీయ నాయకుడి గా వివిధ రంగాలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు ఆయనకు సంబంధించి ఒక అరుదైన గుర్తిం పు పొందారు. జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందడం ద్వారా ఒక గొప్ప అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన క్రమశిక్షణతో సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశిం చకముందే పవన్‌కళ్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం ప్రారంభ మైంది. కరాటే, సంబంధిత యుద్ధకళలపై ఆసక్తి కలిగిన పవన్ కళ్యాణ్ చెన్నైలో ఉన్న సమయంలో కఠినమైన శిక్షణ పొందారు. జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయ నం చేశారు. మార్షల్ ఆర్ట్స్‌పై ఆయన అవగాహన సినిమాల రూపంలోనూ ప్రతిబింబించింది. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బా యి, తమ్ముడు, ఖుషీ, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల ద్వారా ఈ మార్షల్ కళలను తెరపై ప్రదర్శించి ప్రజాదరణ తీసుకొచ్చారు. మార్షల్ ఆర్ట్స్‌పై ఆయన అంకితభావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు ఆయనకు గుర్తింపునిచ్చాయి. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పుర స్కారం లభించింది. అలాగే జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్‌'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం. అంతేకాకుండా, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు "టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా జరిగింది. అధునాతన శిక్షణలో భాగంగా భారతదేశంలో జపాన్ యుద్ధకళలలో అగ్రగణ్యులలో ఒకరైన ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ వద్ద పవన్‌కళ్యాణ్ శిక్షణ పొందారు. ఆయన మార్గదర్శకత్వంలో పవన్‌కళ్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది నైపుణ్యం సాధిం చారు. ఈ మైలురాయి ద్వారా సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రం.. ఈ మూడింటినీ అంతర్జాతీయ వేదికపై సమ న్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇది ఒక గౌరవం మాత్రమే కాదు క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం వంటి విలువలతో నిండిన జీవితకాల ప్రయాణానికి ప్రతిబింబం.

# యువతను సన్మార్గంలో నడిపేది క్రీడలే

### *జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు - పాలకొల్లులో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు*



పాలకొల్లు (చైతన్యరథం): మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ పేరుతో యువత కోడి పందాలు, జూదం ఆటలు వంటి చెడు మార్గంలో పయనించకుండా కుండా నివారించే శక్తి క్రీడలకు మాత్రమే ఉందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఆదివారం సాయంత్రం బీఆర్‌ఎంబీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్వర్గీయ కలిగింది రామ రాజు పేరుతో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పురుషుల, మహిళల పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం సభలో మాట్లాడారు. ముందుగా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొ న్న జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జాతీయ జెండాను, జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి క్రీడల జెండాను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాకారులకు అందజేశా రు. శాంతి సందేశంగా పావురాలను, బెలూన్లను గాల్లోకి వది లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కబాడీ జట్ల క్రీడాకారులు అతిథులను పరిచయం చేసుకున్నారు. ఈనెల 14వ తేదీ వరకు నాలుగురోజులు పాటు రాత్రింబవళ్లు ఫ్లడ్ లైట్లు వెలుతురులో జరిగే పోటీలు అత్యంత ఉత్సాహబలిత వాతావరణంలో మొదల య్యాయి. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి పండుగ వేళ క్రీడా పోటీల నిర్వహణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. క్రీడ లు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంచుతా యని, క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొం దించడంలో కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా ఇలాంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలిదిండి రామరాజు సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకుంటూ ఆయన పేరుతో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ గర్వకారణమన్నారు. 2014లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ధర్మారావు ఫౌండేష న్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ క్రీడలను, మహిళలకు ముగ్గురు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. కబడ్డీ పోటీల్లో విజేతలకు 14 లక్షల విలువగల బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రామరాజు సతీమణి జయలక్ష్మి, పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం డీఎస్పీ వేద, జిల్లా రైస్ మిల్లర్ సంఘ అధ్యక్షుడు రామరాజు, కూటమి నాయకులు బోనం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, కోడి విజయ భాస్కర్, దాసరి రత్నంరాజు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వ రరావు, కర్నేన రోజారమణి, వెంకటరెడ్డి, రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్, కదలి గోపి, చేకూరి సూరిబాబు, నరసింహ రాజు, రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

# కర్నూలుకు హైకోర్టు బెంచ్

- **న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి**
- **తిరుమలలో వైసీపీ బండారం బద్దలైంది**
- **పరిశ్రమలు, వాణిజ్య మంత్రి టీజీ భరత్**
- **కర్నూలులో సంక్రాంతి వేడుకలకు హాజరు**

కర్నూలు(చైతన్యరథం): కర్నూలులో న్యాయవాదుల సంక్రాంతి వేడుకల్లో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ముందుగా మంత్రికి న్యాయవాదులుఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ యల మంచి బాలాజీ, పీపీలు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా భరత్ మాట్లాడుతూ న్యాయవాదులకు అన్ని విషయాలపై మంచి అవగాహన ఉంటుంది. న్యాయవాదుల సమస్యల పరిష్కా రం కోసం కృషి చేస్తాను. కర్నూలుకు హైకోర్టు బెంచ్ రావడం ఖాయమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో దీనిపై చర్చిస్తూనే ఉన్నాను. నిబంధనల మేరకు హైకోర్టు బెంచ్ ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఏ, బీ, సీ క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. హైకోర్టు బెంచ్‌తో పాటు కలెక్టరేట్ భవనం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలపై వైసీపీ చిల్లర చేష్టలు ఇకనైనా ఆపాలని హితవుపలికారు. తమ ప్రభు త్వంపై బురదజల్లేందుకు వైసీపీ ఆడిన మద్యం బాటిల్స్ నాటకం బయటపడింది. టెక్నాలజీని ఉపయోగించి ఈ బండారం బయ టపెట్టాం. ఇలా దొరికిపోతారని వైసీపీ నేతలు ఊహించి ఉండరు. ఇలాంటి తప్పుడు పనులను మా ప్రభుత్వం సహించదు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు మా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.

## ఒంటిమిట్ట ఆలయంలో మంత్రి కందుల పూజలు



ఒంటిమిట్ట(చైతన్యరథం): ఒంటిమిట్టలోని కోదండ రామ స్వామి ఆలయాన్ని మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు రాజంపేట నియోజక వర్గం ఒంటిమిట్ట మండలంలో భారీఎత్తున జనసేనలో చేరికలు జరిగాయి. రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందు ల దుర్గేష్ సమక్షంలో సుమారు 400 మంది వైసీపీ కార్యకర్తలు పార్టీలో చేరారు. మంత్రి కందుల దుర్గేష్ పార్టీలో చేరిన వారం దరికీ జనసేన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## సినీ వినీలాకాశపు ధృవతార సూపర్‌స్టార్ కృష్ణ

**- విజయవాడ లెనిన్ సెంటర్‌లో విగ్రహావిష్కరణ**

**- పాల్గొన్న ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర**

విజయవాడ(చైతన్యరథం): సినీ కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహం విజయవాడలో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లో సినీ నిర్మాతలు ఆదిశేషగిరిరావు, అశ్వినీదత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణలో మంత్రి పాల్గొన్నారు. ఎన్నో సాంస్కృతిక, పౌరాణిక, కమర్షియల్ చిత్రాలతో తెలుగు సినిమా చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన ఘనత కృష్ణదే. స్వాంతత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజును తలచుకున్న ప్రతి సారి తెలుగువారి కళ్లల్లో మెదిలే చిత్రం కృష్ణ. సినిమా కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిని ప్రతిక్షణం తలచుకునేలా విగ్రహం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొన్నారు.



చైతన్యరథం

# వైభవంగా గండికోట శోభాయాత్ర

**- పాల్గొన్న మంత్రులు సవిత, కందుల దుర్గేష్**

**- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

గండికోట(చైతన్యరథం): గండికోట ఉత్సవాలు-2026లో భాగంగా ఆదివారం సాయంత్రం గండికోట సాంస్కృతిక, చరిత్రక కళా వైభవాన్ని ఉట్టిపడేలా అత్యంత వైభవంగా శోభాయాత్ర ప్రారంభమైంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్, టూరిజం కౌన్సిల్ చైర్మన్ శ్రీధర్ చెరుకూరితో పాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆదినారాయణరెడ్డి, యువ నాయకులు భూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 11, 12, 13 తేదీలలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాల నిర్వహణకు నాందిగా ఉత్సవాల వైబ్స్‌ను ప్రజల్లో మరింత ఉత్సాహాన్ని నింపేలా సాంస్కృతిక అంశాలను, పురాతన రాచరిక సంస్కృ తిని గుర్తుచేసే వేషధారణలతో శోభాయాత్ర సాగింది. మన గత చారిత్రక వైభ వాన్ని, సంస్కృతి సంప్రదాయాలకు దర్పణం పట్టే.. గండికోట ఉత్సవాలు -2026కు తరలివచ్చిన సందర్శకులు, పర్యాటక ప్రియులు, కుటుంబ సమేతంగా తరలివచ్చిన ప్రతిఒక్కరూ శోభా యాత్రలో భాగస్వామ్యమై పారవశ్యం చెందారు. జిల్లా ఎస్పీ షేల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా ఇన్‌చార్జ్ జేసీ విశ్వేశ్వరనాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, జెడ్పీ సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఏపీ రిజిస్ట్రేషన్ శాఖకు 'ఉత్తరాఖండ్ సీఈసీ ప్రశంసలు

**- 10 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి**

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనా సంస్కరణలు..ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో తీసుకువచ్చిన మార్పులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. తాజాగా ఏపీలోని రిజిస్ట్రేషన్ విధానంపై ఉత్తరాఖండ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పురుషోత్తం ప్రశంసల వర్షం కురిపించారు. కేవలం వినడమే కాదు, స్వయంగా అనుభవించిన తర్వాతే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విశాఖ జిల్లా ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తన కుటుంబ ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ఆయన ఇక్కడి పనితీరు చూసి ఆశ్చర్యపోయారు. కేవలం 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొత్తం పూర్తయిందని, ఎక్కడా జాప్యం లేకుండా పనులు జరగడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ అంటే గంటల తరబడి వేచి చూడటం, మధ్యవర్తుల ఇబ్బందులు ఉండేవని, కానీ ప్రస్తుత విధానం ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని ఆయన కొనియాడారు. దీనికి ప్రధాన కారణాలు రాష్ట్రంలో ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు, స్లాట్ బుకింగ్ వల్ల ముందే సమయాన్ని కేటాయించుకోవడం వల్ల క్యూలో నిలబడాల్సిన అవసరం తప్పడం, సాంకేతికత వాడకం వల్ల అవినీతికి తావు లేకుండా పనులు వేగవంతం అవ్వడం.

**ఏపీ పాలన భేష్**

స్లాట్ బుకింగ్ విధానం వల్ల ప్రజల సమయం ఆదా అవ్వడమే కాకుండా వ్యవస్థలో పారదర్శకత పెరిగింది. ఇది ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. పాలనలో సాంకేతికతను జోడిస్తే సామాన్యుడికి ఎంతటి మేలు జరుగుతుందో ఏపీ రిజిస్ట్రేషన్ శాఖ నిరూపిస్తుంది.

**- బీవీఆర్‌సీ పురుషోత్తం, ఉత్తరాఖండ్ సీఈసీ**

## చిత్తూరుకు 249 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు

**- రూ.63 కోట్ల వ్యయంతో వసతులు, అభివృద్ధి పనులు**

**- ప్రజలకు చేరువ కానున్న మెరుగైన వైద్యసేవలు**

**- ఎంపీ దగ్గుమళ్లకు మంత్రి సత్యకుమార్ లేఖ**



చిత్తూరు(చైతన్యరథం): నిరుపేదలకు సైతం మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉన్నత లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గ్రామీణ వైద్య కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంతో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి 249 గ్రామీణ వైద్య కేంద్రాలు మంజూరయ్యాయి. రూ.63.692 కోట్ల వ్యయంతో చేపట్టబోయే ఆరోగ్య వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ లేఖ ద్వారా తనకు తెలియ జేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో విలేజ్ హెల్త్ క్లీనిక్- 249, బ్లాక్ పబ్లిక్ యూనిట్స్- 18, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు- 2, ఏకీకృత ప్రజారోగ్య కేంద్రాలు -1 మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టబోయే గ్రామీణ ఆరోగ్య వైద్య కేంద్రాలు పేద ప్రజల పాలిట ఆరోగ్య సంజీవినిలా పనిచేస్తాయన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి పూనుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు తాను కృతజ్ఞతలు తెలిపారు.

## అమరావతి వినాశనమే జగన్‌రెడ్డి లక్ష్యం

- **రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికే కుట్రలు**
- **నిధులు రాకుండా అడ్డుకునే ప్రయత్నం**
- **అందుకే రాజధానిపై బురద జల్లుతున్నారు**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల ధ్వజం**



అమరావతి(చైతన్యరథం): అమరావతి వినాశనమే జగన్‌రెడ్డి లక్ష్యమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. రాజధాని అమరావతిపై జగన్ అసంబద్ధ ప్రకటన లతో ప్రజల్లో నవ్వుల పాలవుతున్నారని వ్యాఖ్యానించారు. రాజ్యాం గంలో 'క్యాపిటల్ అనే పదమే లేదని ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్న ఆయన..రాజధాని పదం లేదనడం రాజ్యాంగంపై జగన్ అవగాహనారాహిత్యానికి నిదర్శనం. ప్రతిపక్షంలో అమరావతి రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు అవసరమన్న జగన్, ముఖ్యమంత్రిగా మూడు రాజధానుల సిద్ధాంతాన్ని తెచ్చారు. రాజధాని అంశంపై జగన్ గందరగోళంలో ఉన్నారు. అమరావతి నదీ తీరంలో ఉండకూ డదంటూ ఒకే అంశంపై మూడు వేర్వేరు సందర్భాల్లో మూడు వేర్వేరు మాటలు చెప్పారు. ప్రపంచంలోని అనేక జాతీయ రాజధానులు, ప్రధాన నగరాలు నదీ తీరాలపైనే అభివృద్ధి చెందాయి. నీటి వనరులు, వాణిజ్యం, రవాణా వంటి కీలక అవసరాల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లోనే రాజధానులు ఏర్పడ్డాయి. డాన్యూబ్ నది తీరం వెంబడి నాలుగు రాజధానులు ఉన్నాయి. ఆస్ట్రియా, స్లోవేకియా, హంగేరీ, సెర్బియా వంటి నాలుగు రాజధానులను డాన్యూబ్ నది తీరం వెంబడే ఉన్నాయి. నైల్ నదిపై కైరో, థేమ్స్‌పై లండన్, సైన్‌పై పారిస్, పోటోమాక్‌పై వాషింగ్టన్ డీసీ వంటి రాజధానులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి చెందకూడదనేదే జగన్ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులు, నిధులు రాష్ట్రానికి రాకూడదన్నదే జగన్ లక్ష్యం. అమరావతి అభివృద్ధి జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక కార్యకలా పాలు పెరుగుతాయి, ఉపా ధి అవకాశాలు విస్తరిస్తాయి, సమగ్ర అభివృద్ధికి బలమైన ఎకో సిస్టమ్ ఏర్పడుతుంది. ఇది జగన్‌కు ఇష్టం లేకపోవడం దురదృ ష్టకరమని మండిపడ్డారు.

## షాదీమంజిల్ అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేస్తాం

**- గత వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది**

**- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ**

**- కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరు**



నెల్లూరు(చైతన్యరథం): కోటమిట్టలోని షాదీమంజిల్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మంత్రికి ముస్లిం సోదరులు ఘనస్వాగతం పలికారు. నూతన కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు. షాదీమంజిల్ అభివృ ద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాదీమంజిల్ అభివృద్ధి కోసం 13 మందితో కమిటీని ఏర్పాటు చేశాం. కమిటీ చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా కమిషనర్ ఉం టారు. మరో ఇద్దరు ప్రభుత్వాధికారులు కమిటీలో ఉంటారు. 2014లో నేను మంత్రిగా ఉన్నప్పుడు షాదీ మంజిల్ నిర్మాణానికి అప్పటి మేయర్ అజీజ్ శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం షాదీ మంజిల్ అభివృద్ధిని గాలికొదిలేసింది. మా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక తిరిగి అభివృద్ధి చేశాం. స్థానికుల అభ్యర్థనతో నారా యణ సంస్థ నుంచి మౌలిక సదుపాయాలు కల్పించాను. ఎకో సిస్టం చేసి రీ సౌండ్ రాకుండా చేసే బాధ్యత తనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ తహసీన్, స్థానిక కార్పొరేటర్ కరీముల్లా, డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి జాకీర్, టీడీపీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్, కమిటీ సభ్యులు, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## పాలకొల్లులో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

- **ప్రారంభించిన మంత్రి నిమ్మల రామానాయుడు**
- **వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు**
- **నాలుగురోజుల పాటు సంక్రాంతి సంబరాలు**



పాలకొల్లు(చైతన్యరథం): పట్టణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిదిండి రామరాజు-ఎమ్మెల్యే కప్ పేరుతో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీమ్ ఆస్మితో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నాలుగురోజుల పాటు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి. యువతీ, యువకులకు రెండు విభాగాలుగా జరుగనున్న పోటీలు జరుగుతాయి. జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకా రులు తరలివచ్చారు. ధర్మారావు ఫౌండేషన్ ద్వారా గత 11 ఏళ్ల నుంచి నిమ్మల సంక్రాంతి సంబరాలు నిర్వహిసున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదా యాలను తెలియజేయడంతో పాటు యువత చెడు మార్గాల వైపు వెళ్ళకూడదు అనే ఉద్దేశంతోనే పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత చదువుతో పాటు, క్రీడల్లోనూ రాణించాలి. క్రీడలు యువ తలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అర్ధరాత్రి వరకు ఫ్లడ్ లైట్ల వెలుతురులో కబడ్డీ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి.

# విద్యతోనే బీసీలు శాసించే స్థాయికి

- వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో స్థలాల కేటాయింపు
- టీడీపీతోనే వడ్డెర్ల సంక్షేమం
- ఎన్నికల హామీ మేరకు వడ్డే ఓబన్న జయంతికి శాశ్వత జీవో జారీ
- రాష్ట్ర స్థాయి జయంతి కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అనంతపురం (చైతన్యరథం): విద్యతోనే బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి చేరుకోగలరని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీషర్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. అనంతపురం నగరంలో ఆదివారం నిర్వహించిన ఒడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీలు అంబికా లక్ష్మీ నారాయణ, పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్ రాజుతో కలిసి పూల మాలలు వేసి, మంత్రి సవిత ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల హామీల్లో భాగంగా వడ్డెరలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ.. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ శాశ్వత జీవో జారీ చేసిందన్నారు. గతేడాది గుంటూరులో నిర్వహించుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వడ్డెర సామాజిక వర్గీయుల వినతి మేరకు ఈ పర్యాయం అనంతపురంలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీషర్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. బీసీలకు గుర్తింపు ఇచ్చిన, అండగా నిలిచిన నాయకులు ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీల సంక్షేమ కోసం మొదట సమావేశం నిర్వహించారని, బీసీల పట్ల నిజమైన నిబద్ధతతో ముందుకు సాగుతున్నామన్నారు. బీసీ మహిళనైన తనకు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర్ల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని తెలిపారు. యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వడ్డర్లకు ఇచ్చిన హామీ మేరకు వారికి మేలు చేయాలని నిబద్ధతతో వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా శాశ్వతంగా రాష్ట్ర వేడుకగా జరుపుకోవాలని జీవో వచ్చేలా కృషి చేశారన్నారు. విద్యతోనే పురోగతి సాధ్యమని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తోందని తెలిపారు. తల్లికి వందనం, తదితర విద్యా పథకాలలో ఎక్కువ మంది బీసీలే లబ్ధి పొందుతున్నారన్నారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. క్వారీలలో 15 శాతం మేర వడ్డెర్లకు రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. త్వరలో ఆదరణ 3.0 పథకాన్ని చేపట్టబోతున్నామని, ఆ పథకం అమలులో వడ్డెరకు అధిక ప్రాధాన్యమిస్తామని మంత్రి సవిత తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన రేనాటి వీరుడు అని కొనియాడారు. 1857 సిపాయిల తిరుగుబాటు కన్నా ముందుగానే రైతుల కష్టం దోపిడీకి గురి కాకూడదని, దేశ ప్రజలపై బ్రిటిష్ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడారన్నారు.

ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ, అనంతపురం జిల్లా బీసీల గడ్డ అని, వడ్డే ఓబన్న 219 వ జయంతి రాష్ట్ర పండుగగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలు మన అనంతపురంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, తన నియోజక వర్గ కేంద్రం మడకశిరలో వడ్డే ఓబన్న విగ్రహం సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లికార్జున, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకట శివుడు, కొల్లకుంట అంజినప్ప, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య, సహా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వడ్డెర సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో విద్యాదానం గొప్పది

- ప్రభుత్వ పాఠశాలలకు కొత్తరూపు
- పీవీఆర్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల్లో మంత్రి గొట్టిపాటి



ఒంగోలు (చైతన్యరథం): అన్నీ దానాల్లోకి విద్యాదానం గొప్పదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అన్నదానం ఒకరి ఆకలిని మాత్రమే తీరిస్తే, విద్యాదానం వ్యక్తి ఆకలితో పాటు వ్యవస్థను కూడా సరిదిద్దుతుందన్నారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు పీవీఆర్ స్కూల్ శతాబ్ది ఉత్సవాల్లో సహచర మంత్రి డోలా బాలశ్రీవీరాంజనేయ స్వామితో కలిసి మంత్రి గొట్టిపాటి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వస్తే గ్రామీణ విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. అన్ని పనులు ప్రభుత్వాలే చేసే వరకు ఎదురు చూడకుండా, వ్యక్తులు కూడా సమాజ అభివృద్ధికి చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. సహచర మంత్రి నారాయణ నెల్లూరులో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వీఆర్సీ పాఠశాలను తీర్చిదిద్ది పేదలకు విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. దాతల సహకారంతో ఇప్పటి వరకు సుమారు 6,500 మంది పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, విజయకుమార్ తో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరి వృథా జలాలు వాడుకుంటే తప్పేంటి?

- న్యాయం మన వైపే ఉంది, గట్టిగా వాదించండి
- లీగల్ టీమ్‌తో జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు
- పోలవరం-బనకచర్ల/నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై నేడు సుప్రీంలో విచారణ



అమరావతి (చైతన్యరథం): గోదావరి నదీ జల ప్రవాహానికి దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. సముద్రంలో వృథాగా కలిసిపోతున్న 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు నీటిని వాడుకుంటే తప్పేంటి అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తోటి తెలుగు రాష్ట్రానికి స్నేహ హస్తం అందిస్తుంటే, వారు ఏపీకి అన్యాయం జరిగేలా కోర్టుకి వెళ్లడం విచారకరమన్నారు. పోలవరం-బనకచర్ల/నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులు, న్యాయవాదులుతో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని లీగల్ టీమ్‌కు మంత్రి నిమ్మల సూచించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులు, లీగల్ టీంకు అందించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

ఏటా వృథాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీల నీటిలో, కేవలం 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామన్నారు. +ౌఱు అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకి ఉందన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గోదావరి బేసిన్ లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలుగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చన్నారు. వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా రామానాయుడు చెప్పారు. కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజుబులిటీ రిపోర్ట్ సమర్పించాం, వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నామన్నారు. డీపీఆర్ కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమే అన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని, రామానాయుడు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ తరఫున సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదిస్తున్నారు. కౌన్సిల్లో మరో న్యాయవాది జయదీప్ గుప్తా కూడా ఏపీ తరఫున వాదిస్తున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సి నరసింహమూర్తి, న్యాయవాదులు, ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి

బనగానపల్లె (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి ఆదివారం స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహంచిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.



# అడవి బిడ్డలతో సంక్రాంతి సంబరాలు



పాతపట్నం, (చైతన్యరథం):పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం గొట్టిపల్లి గ్రామ పంచాయతీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గిరి పుత్రుల మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరై,టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ,క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని,ఇలాంటి గ్రామీణ స్థాయి క్రీడా పోటీలు యువ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రత్యేకంగా గిరి పుత్రుల సంక్షేమం, వారి ప్రతిభకు గుర్తింపు కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో స్థానిక కోర్టు కూడలి వద్ద రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆవిష్కరించి, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులే పట్టణానికి నిజమైన సారథులు

## ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస, (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఆమదాలవలస పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు గౌరవం చాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవికుమార్ గారు పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనెతో కూడిన అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమూల్యమని, వారి సేవల వల్లనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. ఎండా, వానా, కాలం చూడకుండా ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని కూన రవికుమార్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల్లో ఉత్సాహం పెరిగిందని, తమ సమస్యలపై ప్రభుత్వం స్పందిస్తోందన్న నమ్మకం కలిగిందని పలువురు కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస, (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఆమదాలవలస పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఆముదాలవలస గౌరవ శాసనసభ్యుడు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాట్ పట్టి తొలి బంతిని కొట్టి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు మళ్లించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం కూడా పెరుగుతుందన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడా వేదికలు కల్పించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు, టోర్నమెంట్లు నిర్వహించి యువత ప్రతిభను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ గారు ,స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

సారవకోట, (చైతన్యరథం): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడ, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, మూకళ్ళ చిన్నయ్య మాస్టర్ పూర్వపు విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






ఎమ్మెల్యే విప్ బెందాళం అశోక్ బాబు ఇచ్ఛాపురం మండలం కేసుపురం గ్రామంలో శ్రీ త్యాగరాజు స్వామి వారి ఆరాధన మహోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఆదివాసీల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఏలూరు, (చైతన్యరథం): ఆదివాసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు పనిచేస్తున్నామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు గిరిజన్ భవన్‌లో ఆదివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు, సింగం పట్టాభి, మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి చిత్రపటాలకు వారు



పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులకు విద్యాఉపకరణాలు అందించి, భారత రాజ్యాంగం పుస్తకాలను, 2026 డైరీని ఆవిష్కరించిన వారు,,, అనంతరం ఆదివాసీ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజలు, అసోసియేషన్ల ప్రతినిధుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ ఎస్టీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తినా కమిషన్ వెంటనే స్పందిస్తుందన్నారు. రాజ్యాంగంలో ఎస్టీ, ఎస్సీ వర్గాలకు కల్పించిన హక్కులను కాపాడేందుకు కృషిచేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఆదివాసీల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. వారి సమస్యలు పరిష్కరించడంలో పెద్దపీట వేస్తున్నామన్న ఆయన,,, దీనిలో భాగంగానే ఎస్టీల సమస్యల పరిష్కారానికి కమిషన్ కూడా ఎంతో చిత్తశుద్ధితో కృషిచేస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్టీ కమీషన్ సభ్యులు పన్నర్సు వెంకటప్ప, కాకి లక్ష్మీ, బీజేపి జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్‌కిషోర్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పి. జగన్నాథరావు, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, ఏపీ ట్రైబల్ ప్రెసిడెంట్ టి.నాగేశ్వరరావు, సంఘం నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జోన్-2
కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమండ్రి, ఏలూరు
చైతన్యరథం

# సీఎం చంద్రబాబుతోనే మహిళా సాధికారత

## గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు




గోపాలపురం, (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం గ్రామంలో "తల్లీ నీకు వందనం" కార్యక్రమం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డ్వాక్రా మహిళలు, డ్వాక్రా సీఏలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు కలిసి సుమారు 2000 మంది మహిళలతో జరిగిన భారీ ముఖాముఖి కార్యక్రమంలో మహిళల కష్టసుఖాలను తెలుసుకుంటూ, రాష్ట్రం, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంత కీలకమో వివరించారు. మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహిళలే ప్రధాన భాగస్వాములని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళల ద్వారానే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. అందుకే గోపాలపురం నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు బీజం వేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.



## నూజివీడులో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

నూజివీడు, (చైతన్యరథం): ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు సబ్ కలెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న పనులు, మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా చర్చించారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన కొత్త అభివృద్ధి కార్యక్రమాలు, అవసరమైన వసతులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రోగుల సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలను తక్షణమే అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రిని మరింత ప్రజా అనుకూలంగా, మెరుగైన వైద్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సమావేశం జరిగింది.

# అమరావతిపై ఆగని జగన్ నీచరాజకీయం

## జనం ఛీకొట్టడం ఖాయమన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య



ఏలూరు, (చైతన్యరథం): ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై ద్వంద్వ వైఖరితో విషం చిమ్మే విధానాలకు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి స్వస్తి పలకాలని, లేకుంటే ప్రజలు పూర్తిస్థాయిలో వ్యతిరేకించే రోజులు రాక తప్పదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హెచ్చరించారు. 2019 నుండి 24 వరకూ ఏ విధంగా రాజధాని అమరావతి అభివృద్ధిని అడ్డుకున్నారో ప్రజలంతా గమనించారని పేర్కొన్నారు. ఏలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా బీజేపి అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణానికి పటిష్ట చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. ఇదేసమయంలోనే ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిని అమలు చేసే లక్ష్యంతో పెట్టుబడులను ఆకర్షించే పనిలో ప్రభుత్వాధినేతలు నిమగ్నమై ఉంటే, రాబందుల మాదిరి పెట్టుబడులను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్, వైసిపి నాయకులు రంగంలోకి దిగి సంకుచితంగా వ్యవహరిస్తూ విషంకక్కుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజధాని అమరావతి అభివృద్ధిచెందకూడదనేది జగన్ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా తాము చేయాలనుకున్న మంచిని చేసే తీరుతామన్న ఆయన, రాజధాని విషయమై లోక్‌సభలో పెట్టే బిల్లుకు అనుకూలమా, కాదా అన్నది స్పష్టం చేయాలన్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే వైఖరికి, నాటకాలకు తెరదించాలని ఘాటుగా సూచించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని, ఆయన నాయకత్వంలో యువనేత నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి పరుగులు పెడ్తోందని స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కిషోర్ మాట్లాడుతూ ప్రజల్ని మభ్య పెట్టే దోరణిని వైసిపి నాయకులు విడనాడాలని హితవు పలికారు. లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలు మరింత గుణపాఠం చెప్తారని వ్యాఖ్యానించారు.



ఉంగుటూరు నియోజకవర్గం నుంచి పలువురు ఆప్కాబ్ చైర్మన్, ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ద్వారా వైధ్యసేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన రూ. 13,87,468/- విలువగల 29 చెక్కులను నాలుగు మండలాల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గ్రామ నాయకుల సమక్షంలో లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గంగానమ్మ గుడిలో ఎమ్మెల్యే పూజలు

ఏలూరు, (చైతన్యరథం): స్థానిక శ్రీ గంగానమ్మ గుడి (పాత గంగానమ్మ గుడిలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో జుఖణా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి,17వ డివిజన్ ఇంచార్జ వీరంకి త్రినాథ్, వీరమాచినేని చందు, వివిధ హెూదాలలో ఉన్న కూటమి నాయకులు, గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిటీలో 50 వేల మొక్కలు నాటడమే లక్ష్యం : మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 50వేల మొక్కలు నాటడమే లక్ష్యం అని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 28 డివిజన్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్టు ఆయన వెల్లడించారు. 14వ డివిజన్ సాయిబాబా గుడి వద్ద ద్వారకామాయి నగర్ లో చెట్లు నాటే కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో 2000 మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క వీధిలో ఒక్కొ రకం పూలు పూచే విధంగా చెట్లు నాటడం జరుగుతుందన్నారు. ప్రతి డివిజన్లో ఐదు మీటర్ల కి ఒక మొక్క నాటడం జరుగుతుందన్నారు. తాను పలుమార్లు చండీగర్ సిటీని విజిట్ చేయడం జరిగిందని అక్కడ పచ్చదనం బాగుంటుందన్నారు. ప్రతి ఐదు మీటర్ల కి ఒక చెట్టు ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పచ్చదనం పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారన్నారు. నెల్లూరు లోని అన్ని మున్సిపాలిటీలలో మంచినీటి వసతి, పాఠశాలలు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్, రోడ్లు, డ్రైన్లు, హాస్టల్లో, కమ్యూనిటీ హాళ్ళు అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నగరంలోని 13 రైన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఎనిమిది డ్రైన్స్ మరమ్మతుల ప్రారంభించడం జరిగిందన్నారు త్వరలో మిగిలిన ఐదు ట్రైన్లు కూడా త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. పచ్చదనం పెంపొందించే విషయమై గ్రీన్ కార్పొరేషన్ మరియు నగర్ పాలక సంస్థ సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. దీని కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2017 లో వచ్చిన తుఫాన్ కారణంగా చాలావరకు నగరంలో మునిగిపోవడం జరిగిందని అటువంటి పరిస్థితి మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిధులు కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ఖజానా ఖాళీ అయినప్పటికీ విడతల వారీగా పూర్తి చేయడం జరుగుతుందని ప్రజలు కొంత సంయమనం పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల అధికారిని హిమబిందు, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, పసుపులేటి మల్లి, రామాంజనేయరెడ్డి , రమణ కుమార్, మీరాబాషా స్థానిక ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సమష్టిగా పని చేద్దాం

## పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జానీ సైద



పల్నాడు, (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆత్మీయ సమావేశం జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా నిర్వహించారు. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులందరూ సమన్వయంతో సమష్టిగా పనిచేసి, పార్టీని ప్రజల్లోకి ఇంకా బలంగా తీసుకుపోవాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ జానీ సైదా సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులతో ముఖాముఖి నిర్వహించి, పరిచయం చేసుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జిల్లా కమిటీలో పదవీ బాధ్యతలు తీసుకున్న 40 మంది సభ్యులు జిల్లా నలుదిశల పార్టీ కార్యక్రమాలను ఉన్నతంగా తీసుకుపోవాలి అని కోరారు. 14 లక్షల మంది ఓటర్లు ఉన్న పల్నాడు జిల్లాలో పార్టీ మనకు అవకాశం ఇచ్చిందని, దీన్ని అదృష్టంగా భావించాలన్నారు. పదవులు భారంగా కాకుండా బాధ్యతగా తీసుకోని, పార్టీలో సూక్ష్మస్థాయిలో ఉన్న లోపాలను, సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించి పార్టీకి మరింతగా సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యాలయం కార్యదర్శి గొట్టిపాటి జనార్ధనరావు, జిల్లా కమిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కానూరుకు ముందే వచ్చిన సంక్రాంతి

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడే

కానూరు, (చైతన్యరథం): తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పలు సీసీ రోడ్లు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వారం ముందే సంక్రాంతి పండుగ వచ్చిందన్నారు. చేసిన అభివృద్ధికి ప్రతి ఒక్కరు వీధుల్లోకి వచ్చి స్వాగతం పలుకుతుంటే మనసుకు సంతోషం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం మురికి కూపంఘుఆ మార్చిన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామన్నారు. గత వరదలకు కానూరు ప్రాంతం మునిగిపోయిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేసామన్నారు. సమస్య చూసి పారిపోయే తత్వం తనది కాదని సమస్యకు ఎదురెళ్లి దానిని పరిష్కరించే దిశగా చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 80 శాతం డ్రైనేజీ పనులు 40 శాతం రోడ్డు పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయడమే తనకు తెలుసని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. తనకు ఓటు వేసిన ప్రజలకు రుణం తీర్చుకునే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# అణగారినవర్గాల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు, (చైతన్యరథం): నియోజకవర్గం కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్, జిల్లా తెదేపా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి హాజరయ్యారు.

వడ్డెర సామాజిక వర్గానికి చుక్కాని వంటి నాయకుడు, చిరస్మరణీయుడు వడ్డెర ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారావు పరిపాలనలో సైన్యాధక్షుడిగా పని చేసిన వీరుడు, వారి జయంతిని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారిక పండుగగా ప్రకటించిన నేపథ్యంలో వారి విగ్రహాన్ని మొదటిగా పెనమలూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకుని ఈ రోజున ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్, అన్నారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉండే వడ్డెర సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, బీసీ కులాల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే వడ్డెర ఓబన్న జయంతి అధికారిక పండుగగా ప్రకటించడమనీ, గత ప్రభుత్వంలో బీసీ కులాలకు ఉత్తుత్తి పదవులు అంటగట్టి, బీసీలను అవమానపరిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కార్యకర్తల సన్మానం

విజయవాడ, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలోని ఉత్తమ కార్యకర్తలకు సన్మానం జరిగింది. రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కేశినేని చెన్నయ్య సూచనలతో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం పాటుపడిన కష్టపడిన 250 మంది ఉత్తమ కార్యకర్తలను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దూండి రాకేష్ మాట్లాతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, నాయకులు మారారేమో గాని తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు మాత్రం శాశ్వతంగా ఇదే పార్టీలోనే ఉన్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కార్యకర్తల పార్టీనే అని, తెలుగుదేశం పార్టీ ఇంతటి ఘనవిజయం సాధించడానికి కార్యకర్తలే ముఖ్య కారణమని తెలిపారు. అందుకే ఈరోజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ఉత్తమ కార్యకర్తలను సన్మానించడం జరిగిందని తెలిపారు. యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని రాబోయే రోజుల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి మరిన్ని ఎక్కువ నామినేటెడ్ పదవులు వస్తాయని తెలిపారు. నాగుల్ మీరా గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఇస్తుందని అండగా ఉంటుందని ఈ సన్మానాలతో మరొకసారి నిజమైందని చెప్పారు. రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్, దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ మీరా, పశ్చిమ నియోజకవర్గ పలువురు క్లస్టర్ ఇంచార్జిలు డివిజన్ ప్రెసిడెంట్లు తెలుగుదేశం సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలుగుజాతి సంస్కృతికి ప్రతీక సంక్రాంతి పండుగ

## ఎంపీ కేశినేని శివనాథ్, పాల్గొన్న ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు




విజయవాడ, (చైతన్యరథం): తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకగా నిలుస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పంటల పండుగగా, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పండుగగా సంక్రాంతికి విశిష్ట స్థానం ఉందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ 316డి డిస్ట్రిక్ట్ మహానగర్ ఆధ్వర్యంలో విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు మరియు చిలక జ్యోతిష్యం వంటివి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ పండుగ శోభను తిలకించారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పూర్తి ప్రోత్సాహాన్ని అందిస్తారని, ఇటీవల విజయవాడ ఉత్సవ్ , ‘అమరావతి ఆవకాయ్’ కార్యక్రమం సాధించిన విజయమే నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధితో పాటు సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి ప్రాంతంలో కళలు, సాహిత్యం ప్రోత్సహించే విధంగా టూరిజం పెంపొందించటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఉత్సవాలు, సంబరాలు ఇంకా జరగాలని ఆకాంక్షిస్తూ, టూరిజం అభివృద్ధి చెందితే మనీ సర్క్యూలేషన్ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో త్వరలో ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, అదేవిధంగా కొండపల్లి, పున్నమి ఘాట్, కనకదుర్గమ్మ ఆలయం, వేదాద్రి వంటి ప్రాంతాలను కలిపి విజయవాడను ఒక ప్రముఖ టూరిజం సర్క్యూట్‌గా పర్యాటక శాఖ తీర్చిదిద్దాలని ఎంపీ ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ అంటేనే పంటలు ఇంటికి వచ్చే శుభసమయమని, లోకమంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ వక్కలగడ్డ భాస్కరరావు, ఆంజనేయులు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ముందు తరాలకు తెలియచేప్పాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ సీహెచ్ ఆంజనేయులు, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ ఎన్.వి.ఎస్.ప్రసాద్, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ శ్రీనివాసరెడ్డి, మహానగర్ లయన్స్ క్లబ్ ఆర్గనైజర్ జవహర్ లాల్, పాస్ట్ మల్టీపుల కౌన్సిల్ చైర్మన్ శ్రీ శాంతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నెల్లూరుకు ఔటర్ రింగ్ రోడ్ అవసరం లేదు

## మంత్రి డాక్టర్ నారాయణ స్పష్టీకరణ



నెల్లూరు, (చైతన్యరథం): ప్రస్తుతానికి నెల్లూరుకు ఔటర్ రింగురోడ్ అవసరం లేదని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ వేయాలన్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉద్దేశం సరైనదేనన్నారు. ఐతే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యం కాదన్నారు. గతంలో ట్రాఫిక్ అంతా ట్రంక్ రోడ్ మీద హై వే వెళ్ళేదని, రోడ్డును రెండుగా డివైడ్ చేసేదన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు ఉండేవన్నారు.మినీ బైపాస్ ఏర్పాటు తర్వాత ట్రంక్ రోడ్ లో ట్రాఫిక్ తగ్గిందన్నారు. త్వరలో నాలుగు లైన్ల బైపాస్ ను ఆరు లైన్లు చేస్తున్నారని, రూరల్ , సిటీ లో హై వే పై రెండు అండర్ పాస్‌లు రాబోతున్నాయన్నారు. ఔటర్ రింగ్ రోడ్ కి 2 వేల కోట్లకు పైగా నిధులు కావాలన్నారు. రోడ్ డిజైన్, భూ సమీకరణకు ఎక్కువ నిధులు అవసరం అవుతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక స్థితిలో అంత కేటాయించే పరిస్థితి లేదన్నారు. దలతమ అజెండాలో ఔటర్ రింగ్ రోడ్ ప్రస్తావన లేదన్నారు. జనాభా పెరిగి ఇబ్బందులు వస్తే ఓఆర్ఆర్ గురించి ఆలోచిస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటమే ఎన్డీయే ప్రభుత్వ ప్రధాన అజెండా అని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# వైసీపీ హయాంలోనే సాగునీటి పథకాలు నిర్వీర్యం

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి విమర్శ



కోవూరు, (చైతన్యరథం): ఎన్టీఆర్, చంద్రబాబుల హయంలోనే రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర జలశక్తి, పర్యావరణ, అటవీ శాఖ, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతులు లేకుండానే 2020, మే నెలలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించారని, దీనిపై తెలంగాణకు చెందిన గోవెల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఈ ప్రాజక్టు పై జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించగా ఈ ప్రాజక్టు నిర్మాణం పై గ్రీన్ ట్రిబ్యునల్ స్టే విధించిందని వెల్లడించారు. నాటి వైసీపీ ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో మన వాదనలను సమర్థవంతంగా వినిపించక పోవడంతో, పర్యావరణ అనుమతులు వచ్చే వరకూ ఈ ప్రాజక్టు పనులను నిలిపివేయాలని గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించిందన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు మేరకు 2020 డిసెంబర్‌లోనే ఈ ప్రాజక్టు పనులను అప్పటి వైసిపి ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే వైసీపీ నాయకులు చంద్రబాబు నాయుడు ఈ ప్రాజక్టు పనులు ఆపేశారని ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ప్రాజక్టు పై గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఇచ్చిన తర్వాత మూడు సంవత్సరాల పాటు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ స్టే ఎత్తివేయించడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. దీనిని బట్టే ఈ ప్రాజక్టుపై వారికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. 2024లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు 2020 లోనే ఈ ప్రాజెక్టును ఎలా ఆపేశారో వైసీపీ నాయకులే చెప్పాలన్నారు. ప్రాజక్టు ను ఆపేసింది వారే,ఆగం చేస్తున్నది వారేనని విమర్శించారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాలో సాగునీరు ప్రాజక్టులు చేపట్టి అప్రాంతాలన్నీ సస్యశ్యామలం చేసింది, స్వర్గీయ నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని స్పష్టం చేశారు. గోదావరి నదిలో వృధాగా పోతున్న జలాలను, కృష్ణానదికి మళ్ళించి తద్వారా నెల్లూరు, రాయలసీమకు సాగునీరు అందించేందుకు చంద్రబాబు నాయుడు పట్టిసీమ ప్రాజెక్టు చేపట్టారన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాజక్టు ద్వారా కరువు కాలంలో లక్షలాది ఎకరాలలో పంటను కాపాడటం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో తగినన్ని వర్షాలు కురవని సమయంలో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు నుండి కృష్ణా జలాలు సోమశిల ప్రాజెక్టు కు నిరందించి నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఆదుకుంది చంద్రబాబు నాయుడునని పేర్కొన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు వాస్తవాలు గ్రహించి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.



# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## ఎంపీ, ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతుల పిలుపు

కోవూరు, (చైతన్యరథం): పదిమంది కోసం పనిచేసేవారు ఎక్కడో ఒక చోట ఉంటారని, అలాంటి వారిని గుర్తించి సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పి4 కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆదివారం బిజిఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సహకారంతో గునపాటి రమేష్‌రెడ్డి కృషితో ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలోని బీసీ కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలకు స్థానిక నాయకులు, గునపాటి అభిమానులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్మశాన వాటికలో చేపట్టిన కర్మ క్రతువుల భవనం, సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్, దహనవాటికలను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంచి మనసున్న మనిషి రమేష్ రెడ్డి అని, ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టడం సంతోషమన్నారు. గతేడాది ఇదే గ్రామంలో 1 కోటి రూపాలయ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా స్మశానవాటికను అభివృద్ధి చేశారని, ఈ ఏడాది మరో కోటి రూపాయలతో మరో స్మశానాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులు గ్రామానికి 5 మంది ఉంటే అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ ఫండ్ అందజేసిన బీజీఆర్ మైనింగ్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో బిసి కాలనీలో ఇచ్చిన ఇళ్ల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని గునపాటి రమేష్ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో గ్రామాలకు వెళ్లినప్పుడు తాగునీరు, స్మశానంలో వసతులు వంటి సమస్యలు అనేకం వచ్చాయన్నారు. వాటిని ఎంపీ ల్యాడ్స్, సీఎస్ఆర్ ఫండ్ వంటి నిధుల ద్వారా క్రమంగా పరిష్కరిస్తున్నట్లు ఆమె తెలిపారు. సీఎం చంద్రబాబు గారు పి4 కార్యక్రమం కింద గ్రామాలకు, ప్రజలను దత్తత తీసుకోవాలని సూచించారని, అందులో భాగంగా రమేష్ రెడ్డి ఈ కార్యక్రమం చేపటడ్డం సంతోషమన్నారు. పి4 ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం హౌసింగ్ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, అనర్హులకు ఇళ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేసిందన్నారు. బిసి కాలనీలో ఉన్న జగనన్న లేఅవుట్‌లో అనేక ఇళ్లు అమ్మకాలు చేశారని చెప్పారు. తప్పకుండా దీనిపై అధికారులతో మాట్లాడి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా ఊర్లకు వచ్చేవారు తమ గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గునపాటి రమేష్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డి, నాయకులు బెజవాడ వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, మాదాల రమేష్ నాయుడు, రామచంద్రయ్య, నాగార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు

## పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి, (చైతన్యరథం): కావలి పట్టణం సీఆర్ఆర్ క్లబ్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కావలి ఏఎంసీ డైరెక్టర్ కొపోల్లు లక్ష్మి, సాదు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కావలి నియోజకవర్గ శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి కావలి ఏఎంసీ డైరెక్టర్ కొపోల్లు లక్ష్మి, సాదు శ్రీధర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ సంస్కృతి ప్రతిబింబించే ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 200 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రతి ముగ్గు వద్దకు స్వయంగా వెళ్లి మహిళలను అభినందించారు. మహిళల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, వారి కళను ప్రశంసిస్తూ, ప్రతి ముగ్గు వద్ద ఫోటోలు దిగారు. ప్రత్యేక ఆకర్షణగా మహిళలతో కలిసి ముగ్గు వేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్రాంతి మన సంప్రదాయాలను, కుటుంబ విలువలను గుర్తు చేసే పండుగ అని అన్నారు. మహిళలు మన సంస్కృతిని తరతరాలకు అందించే ప్రధాన శక్తి అని, ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళలకు ప్రోత్సాహం అందించే కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి, అలహరి సుధాకర్, కావలి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గుత్తికొండ కిషోర్,పట్టణ ప్రధాన కార్యదర్శి,జ్యోతి బాబురావు, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు హర్షయా బేగం ,సోమశిల మాజీ చైర్మన్,కండ్లగుంట మధుబాబు నాయుడు, టీడీపీ నాయకులు బుర్ర శ్రీధర్ రెడ్డి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ఏం సి డైరెక్టర్ పవన్, టీడీపీ సీనియర్ నాయకులు గాదంశెట్టి వేణు, నాయుడు రాంప్రసాద్, తిరువీధి ప్రసాద్, పసుపులేటి బాబురావు ఓగిరాల సుధాకర్. ఓగిరాల రాంబాబు, తోకల వెంకటేశ్వర్లు, కునపరెడ్డి కేశవరావు,మారిశెట్టి రమేష్,మునగ మురళి,శ్రీధర్,శానం హరి,వల్లేరి కిరణ్ కుమార్, షేక్ అలహరి తదితరులు పాల్గొన్నారు..



# రేనాటి యోధుడు వడ్డే ఓబన్న

## అనంతపురంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు, ఓబన్న జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి

అనంతపురం, (చైతన్యరథం): లలితకళా పరిషత్‌లో వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మంత్రి సవితమ్మ, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ పెద్ద ఎత్తున తరలివచ్చిన వడ్డెర సంఘం నాయకులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన యోధుడు వడ్డే ఓబన్న అని, ఆయన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి నివాళులు అర్పించారు. ఆ వీరుని జయంతిని రాష్ట్ర స్థాయి పండుగగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఇప్పటికే నగరంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, వచ్చే జయంతి లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేసి మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తామని చెప్పారు. వడ్డెర్లు చాలా వెనుకబడి ఉన్నారన్నారు. వారి కోసం ప్రభుత్వం ఎంతో చేస్తోందన్నారు. పని ముట్లు ఇవ్వడంతో పాటు మైనింగ్ కార్పొరేషన్ లో 50శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఎమ్మెల్యే వడ్డెర్ల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : రేనాటి వీరుడు, స్వాతంత్య్ర సమర యోధుడు శ్రీ వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా కొత్తచెరువులోని వడ్డే ఓబన్న విగ్రహానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# పుట్టపర్తిలో ఆకట్టుకున్న సాయి విద్యార్థుల స్పోర్ట్స్ మీట్

పుట్టపర్తి, (చైతన్యరథం): సత్యసాయి పుట్టపర్తి విద్యార్థులతో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో సత్యసాయి పాఠశాల విద్యార్థులతో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. విద్యార్థులచే జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా సత్యసాయి విద్యార్థుల ప్రదర్శనతోపాటు గౌరవ వందన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సాయి విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక క్రీడా పోటీలకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ సత్యసాయి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సాంస్కృతిక క్రీడా పోటీల్లో సత్యసాయి విద్యార్థులచే నిర్వహించిన అద్భుత విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.





# పోరాట యోధుడు వడ్డే ఓబన్న



అనంతపురం, (చైతన్యరథం): బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన గొప్ప పోరాట యోధుడు వడ్డే ఓబన్న అని మడకశిర శాసనసభ్యులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు అన్నారు. అనంతపురంలోని లలిత కళాపరిషత్ లో నిర్వహించిన వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల్లో ఎం.ఎస్.రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....భరతమాతను బ్రిటీషు వారి బానిస సంకెళ్ల నుండి విడిపించేందుకు తిరుగులేని పోరాటం చేసిన గొప్ప పోరాట వీరుడు వడ్డే ఓబన్న. ఓబన్న తెలుగుజాతికి నిత్య స్ఫూర్తిగా నిలిచే వ్యక్తి. ఇలాంటి గొప్ప వ్యక్తి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుగారికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, యువమంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు. వడ్డెర్ల సంక్షేమానికి పెద్దపీట వేసి, వారికి అవసరమైన నిధులు సమకూర్చుతున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబుగారు. వైసీపీ దుర్మార్గపు పాలనలో వడ్డెర్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే....మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వడ్డెర్ల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. వడ్డెర్లంతా చంద్రబాబుగారికి తోడుగా ఉండాలని, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతున్నానని ఎం.ఎస్.రాజు అన్నారు. కార్యక్రమంలో మంత్రి సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, దగ్గుబాటి వెంకటప్రసాద్, అనంతపురంజిల్లా టీడీపీ అధ్యక్షులు పూల నాగరాజు, వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

## ప్రజల నుంచి అర్జీ స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు ఁ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేటి సాయంత్రం నుంచి రాత్రి వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవు కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# ప్రగతి పథంలో మాచర్ల పరుగులు

మాచర్ల, (చైతన్యరథం): కారంపూడి మండలంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయలు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, స్థానిక నేతలు పర్యటించారు. కారంపూడిలో రూ. 42 లక్షలతో హెల్త్ సెంటర్ శంకుస్థాపన, రూ.42 లక్షలతో గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన, మిరియాల గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం, రూ.36 లక్షలతో హెల్త్ సెంటర్ శంకుస్థాపన, నర్మాలపాడు గ్రామంలో రూ. 36లక్షలతో హెల్త్ సెంటర్ శంకుస్థాపన, రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం జరిగాయి. ఈ సందర్భంగా గోకులం షెడ్‌లను ప్రారంభించారు.



# ఆ శక్తులు ఇప్పటికీ చురుగ్గానే ఉన్నాయి


- వాటిని ఓడించేందుకు అప్రమత్తంగా ఉండాలి
- వెయ్యేళ్ల తర్వాతా జెండా ఎగురుతూనే ఉంటుంది
- సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో ప్రధాని మోదీ



అహ్మదాబాద్: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకించిన శక్తులు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆ శక్తులపై అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఐక్యంగా, బలంగా తిప్పికొట్టా లని పిలుపునిచ్చారు. గుజరాత్‌లో మూడ్రోజుల పర్యటనలో భాగంగా సోమనాథ్ ఆలయాన్ని ఆదివారం ఆయన సందర్శించి పూజలు చేశారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయంపై విదేశీ దురాక్రమణదారులు అనేకసార్లు దండయాత్రలు చేశారని, ఆలయ విధ్వంసానికి పాల్పడ్డారని, దోచుకున్నారనీ, అయినప్పటికీ ఈ ఆలయం ధైర్యం, త్యాగాలు, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. దురాక్రమణ దారులు కేవలం చరిత్రలో పేజీలకే పరిమితమయ్యారని, సోమనాథ్ ఆలయం మాత్రం చెక్కుచెదరకుండా సమున్నతంగా నిలిచిందని కొనియాడారు. వెయ్యేల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగు రుతూనే ఉందని చెప్పారు. భారతదేశ విశ్వాసానికి స్వాభిమాన్ పర్వ్ ప్రతిబింబమని, ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి వల్లభ్‌భాయ్ పటేల్ ప్రతిన బూనారని, ఆయన చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను కొందరు అడ్డుకున్నా రని విమర్శించారు. సోమనాథ్ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అనుకున్నప్పుడు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారని చెప్పారు. బుజ్జగింపు విధా నాలు అనుసరించి కొందరు సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తీవ్రవాద ఆలోచనా విధానం ఉన్న వ్యక్తుల ముందు మోకరిల్లారని, ఇవే శక్తులు ఇప్పటికీ మన మధ్య ఉన్నాయని అన్నారు. ఆ శక్తులను ఓడించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐక్యమత్యంగా, బలంగా వారి ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

### పినరయి సర్కార్‌పై అమిత్‌షా నిప్పులు



తిరువనంతపురం: సంచలనం సృష్టించిన శబరిమల బంగారం చోరీ వ్యవహారంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వంపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా విమర్శలు గుప్పించారు. బంగారం మాయం కావడానికి బాధ్యులైన వారికి ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం కొమ్ముకాస్తోం దని ఆరోపించారు. ఈ కేసును స్వతంత్ర, తటస్థ విచారణ ఏజెన్సీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. పినరయి విజయన్ ప్రభుత్వం హయాంలో నిజం బయటకు రాదన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరువనంతపురం కార్పొరేషన్‌ను గెలుచుకుంది. ఈ విజయం అనంతరం తిరువనంతపురంలో అమిత్‌షా తొలిసారి పర్యటించారు.

కొత్తగా ఎన్నికైన బీజేపీ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లా డటంతో పాటు పార్టీ మిషన్-2026 ప్రచారానికి శ్రీకారం చుట్టా రు. ఈ ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో అమిత్‌షా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. శబరిమల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ఘటన కేవలం కేరళకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా ఉన్న భక్తులతో ముడిపడిన అంశమని చెప్పారు. కీలకమైన పుణ్యక్షేత్రంలోని విలువైన వస్తువులను కాపాడటంలో విఫలమైన ప్రభుత్వం ప్రజల మత విశ్వాసాలను ఎలా కాపాడుతుందని ప్రశ్నించారు. ఈ కేసులో నిందితులకు అనుకూలంగా ఎఫ్ఐఆర్ రూపొందించినట్టు కనిపిస్తోందన్నారు. ఎల్‌డీఎఫ్‌తో సంబంధం ఉన్న ఇద్దరు అనుమానితుల్లో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో నిష్పాక్షిక విచారణ ప్రశ్నార్థకమేనని అన్నారు.

**తటస్థ ఏజెన్సీకి అప్పగించండి**

శబరిమల బంగారం చోరీపై విచారణను తటస్థ విచారణ ఏజెన్సీకి అప్పగించాలని అమిత్‌షా డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఇంటింటికి వెళ్లి ప్రచారం సాగిస్తుందని, ప్రజల్లో చైతన్యం కలిగిస్తుందని చెప్పారు. 'ఇది ప్రజాస్వామ్యం. తటస్థ ఏజెన్సీకి కేసు దర్యాప్తును అప్పగించాలని సీఎంను నేను డిమాండ్ చేస్తున్నాను' అని అన్నారు.

**కేరళ, బెంగాల్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం**

కేరళ, పశ్చిమబెంగాల్‌లో ఒకే సమయంలో ఎన్నికలు జరుగ నున్నాయని, రెండురాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలను బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో బీజేపీ ఒక అడుగు ముందుకు వేసిందని, రాష్ట్రంలో బీజేపీ సీఎం ఏర్పడేంత వరకూ బీజేపీ ఆగేదిలేదని చెప్పారు. 2047 నాటికి అభివృద్ధి భారతదేశం మోదీ విజన్ అని, వికసిత్ కేరళతోనే వికసిత్ భారత్ సాధ్యమని చెప్పారు.

# ముసుగు ధరించి వస్తే గోల్డ్ విక్రయించం

### *వారణాసి బంగారు దుకాణ వర్తకుల కీలక నిర్ణయం*




ఉత్తరప్రదేశ్: వారణాసి జిల్లా బంగారు దుకాణదారుల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. మాస్క్, హెల్మెట్, స్కార్ఫ్, బుర్కా వంటివి ధరించి వచ్చే కొనుగోలుదారులకు బంగారం అమ్మకూడదని వారు నిర్ణయించారు. ఇటీవల పలు జిల్లాల్లో ముసుగులు, బుర్కాలతో వచ్చిన కొందరు దొంగలు.. దుకాణాల్లో నగలను చోరీ చేయడం, మోసాలకు పాల్పడటం వంటి పనులు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు వెలుగు చూసిన నేపథ్యంలో ముందు జాగ్రత్తగా ఈ నిషేధం విధించినట్లు యూపీ జువెల్లర్స్ అసోసియేషన్(యూపీజేఏ) వారణాసి జిల్లా అధ్యక్షుడు కమల్ సింగ్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖానికి ముసుగు ధరించి దుకాణానికి వచ్చే కస్టమర్ల నగలను విక్రయించమని స్పష్టం చేశాడు. ముఖాన్ని కప్పుకొని వచ్చే వారు వస్తువుల చోరీ, ఇతర నేరాలకు పాల్పడితే.. వారిని గుర్తించి పట్టుకోవడం కష్టమవుతోందని తెలిపాడు. అందుకే తాము మాస్క్, బురఖా, హెల్మెట్, ముసుగు ధరించి వచ్చే వారికి బంగారు ఆభరణాలు అమ్మబోమంటూ షాపుల వద్ద బోర్డులను కూడా ఏర్పాటు చేశామని కమల్ సింగ్ తెలిపాడు. ఇదంతా తమ వస్తువుల భద్రత కోసం మాత్రమేనని, ఏ మతాన్ని ఉద్దేశించింది కాదని ఆయన స్పష్టం చేశారు. దీంతో వారణాసి జిల్లాలో ఇకపై కొనుగోలుదారులు ఎవరైనా దుకాణంలోకి ప్రవేశించేందుకు ముందుగా ముఖంపై ఉన్న ముసుగును తొలగించాకే లోపలికి అడుగు పెట్టాల్సి ఉంటుంది. దీనివల్ల ఆ కస్టమర్ల గుర్తింపు కూడా సులభమవుతుందని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇలాంటి నిషేధం ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ తదితర జిల్లాల్లో ఇప్పటికే అమలవుతోందని యూపీ జువెల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్య నారాయణ్ సేథ్ తెలిపారు. ఇక వీరు తీసుకున్న నిర్ణయాన్ని చాలా మంది స్వాగతించారు. భద్రత, నేరాలు తగ్గించడం కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం మంచిదేననంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు.



సోమనాథ్ శౌర్యయాత్రలో ప్రధాని మోదీ

## కాన్వాయ్ వెంట 108 అశ్వాలు

*ప్రధాని నరేంద్ర మోదీ మూడురోజుల పర్యటనలో భాగంగా ఆదివారం గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ మహాదేవుడి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా నిర్వహించిన శౌర్యయాత్రలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమా లు అందరినీ ఆకట్టుకున్నాయి. విదేశీ దురాక్రమణదారుల నుంచి సోమనాథ్ ఆలయాన్ని కాపాడుతూ ప్రాణత్యాగం చేసిన వీరులకు గుర్తుగా ఏటా ఈ శౌర్యయాత్రను నిర్వహిస్తుంటారు. ఈ సంవత్సరం కూడా శౌర్యయాత్రను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సారి ప్రధాని నరేంద్ర మోదీ ఈ యాత్రలో పాల్గొన్నారు. శౌర్య యాత్రలో భాగంగా మోదీ ఆ యోధులకు నివాళులర్పించారు. ఈ యాత్రకు భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు, మోదీ.. మోదీ అని నినాదాలు చేస్తూ ఆయనకు స్వాగతం పలికారు. ఇక ఇక్కడ ఏర్పా టు చేసిన 108 గుర్రాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వాటిని ఈ యాత్ర కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చారు. శౌర్య యాత్రలో భాగంగా ఆలయం వైపు వెళుతున్న మోదీకి అశ్వాలే ఎస్కార్ట్‌గా మారినట్లు ఆ దృశ్యం కనిపించింది. అనంతరం మోదీ సోమ్‌నాథ్ ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు.*

## అత్యాచార ఆరోపణలు..

# కేరళ ఎమ్మెల్యే అరెస్ట్




అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న కేరళ ఎమ్మెల్యే రాహుల్ మామక్కుటత్తిల్‌ను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. పాలక్కాడ్లోని ఒక హెూటల్ నుంచి కస్టడీలోకి తీసుకు న్నారు. ఇటీవల ఓ యువతి అతడిపై అత్యాచార ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ అరెస్టు చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాహుల్ మామ్కుటత్తిల్ తమను లైంగికంగా వేధిస్తున్నట్లు గతంలో ఓ నటి, మరో యువతి అతడిపై ఫిర్యాదు చేశారు. దాంతో అత్యాచార కేసులు నమోదయ్యాయి. వాటిల్లో ముందస్తు బెయిల్ పొందారు. ఇటీవల మరో యువతి కూడా అతడిపై ఆరోపణలు చేసింది. రాహుల్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని.. అనంతరం గర్భాన్ని తొలగించు కోవాలని బెదిరించాడంటూ ఫిర్యాదు చేసింది. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మానసికంగా, శారీరకంగా వేధింపు లకు గురిచేసినట్లు ఆరోపించింది. రాజకీయంగా అతడికి పలుకుబడి ఉండడంతో ఇన్ని రోజులు పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయానని.. అయితే ఎమ్మెల్యేపై రేప్ కేసులు నమోదు కావడంతో తాను కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఇక అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడిని పాలక్కాడ్‌లో తాజాగా అరెస్టు చేశారు. వరుస లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అతడిని బహిష్కరించింది.

# ఇరాన్‌లో ప్రజా తిరుగుబాటు తీవ్రతరం

- నారి బిగించిన ఉద్యమం
- ముందుండి నడిపిస్తున్న మహిళలు
- దేశమంతా పాకిన ఖమేనీ వ్యతిరేక ఉద్యమం
- నగరాల ఆక్రమణకు యువరాజు పిలుపు



టెహ్రాన్: ఇరాన్‌లో మహిళలు 'కట్టుబాటు' సంకెళ్లను తెంచు కొని స్వేచ్ఛ కోసం పొలికేక పెడుతున్నారు. ప్రభుత్వం బలవంతం గా తొడిగిన ముసుగులను లాగిపడేసి మంటల్లో ఆహుతి చేస్తున్నారు. ఇస్లామిక్ మతపెద్ద అయతొల్లా అలీ ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లో కదం తొక్కుతున్నారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా వేలమంది ఉద్యమకారులు 'ఖమేనీ చావనీ' అంటూ గర్జిస్తున్నారు. మహిళలపై అడుగడుగునా ఆంక్షలు ఉండే ఇరాన్‌లో.. దాదాపు రెండు వారాలుగా ఉద్యమానికి మహిళలే నాయకత్వం వహిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి ఖమేనీ అధికారాన్ని కూలదోయటమే లక్ష్యంగా పోరాడుతున్నారు.

ఇరాన్‌లో ఖమేనీ చిత్రపటాలను అవమానించటం, తగులబెట్టడం తీవ్రమైన నేరం. ఇప్పుడు మహి ళలు దానినే అస్త్రంగా మార్చుకు న్నారు. ఓ యువతి ఖమేనీ ఫొటో కు నిప్పు పెట్టి, ఆ మంటతో సిగరెట్ వెలిగించుకుంటున్న ఫొటో ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఇరాన్‌లో మహిళల ధూమపానం కూడా నిషిద్ధమే. ఆ దేశంలో మహిళలు బయటకు వెళ్లాలంటే జుట్టు కనపడకుండా హిజాబ్ కప్పుకోవటం తప్పనిసరి. తాజా నిరసనల్లో మహిళలు తమ హిజాబ్‌లను మంటల్లో కాల్చివేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు.

**మీ పాలనే వద్దు..**

గతంలో మహిళలు కఠినమైన నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయగా, తాజా నిరసనల్లో ఇస్లామిక్ రిపబ్లిక్ పాలనే వద్దనే నినాదం బలంగా వినిపిస్తోంది. ఇరాన్‌లో 1979లో వచ్చిన ఇస్లామిక్ విప్లవం తర్వాత నుంచి ఖమేనీల కనుసన్నల్లోనే పాలన అంతా సాగుతోంది. తాజాగా ప్రజలు ఇస్లామిక్ రిపబ్లిక్ పాలన పోయి.. ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలని డిమాండ్ చేస్తున్నారు. కొందరు మాత్రం తిరిగి పహ్లావి రాజవంశ పాలనను కోరుకుంటున్నారు. టెహ్రాన్‌లో జరిగిన నిరసనల్లో ముఖానికి రక్తం పూసుకుని పాల్గొన్న ఓ వృద్ధురాలు.. 'నాకు భయం లేదు.. ఎందుకంటే నేను 47 ఏళ్ల క్రితమే మరణించాను' అని నినాదాలు చేస్తున్న వీడియో వైరల్ అయ్యింది. 'ఇస్లామిక్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విప్లవానికి ఇరాన్ యువతులే నాయకత్వం వహిస్తున్నారు' అని డాక్టర్ మాలోఫ్ అనే రాజకీయ విశ్లేషకుడు ట్వీట్ చేశారు. గత ఏడాది డిసెంబర్ 28న మొదలైన తాజా ఉద్యమం.. రాజధాని నగరం టెహ్రాన్‌ను దాటి దేశం నలుమూలలకు పాకింది. శనివారం రాత్రి టెహ్రాన్‌లో భారీ నిరసన ప్రదర్శ న జరిగింది. వేలమంది ప్రజలు ఇందులో పాల్గొన్నారు.

**ఉద్యమం తీవ్రతరానికి పిలుపు**

మరోవైపు అమెరికాలో ఉంటున్న పహ్లావి రాజవంశ యువరా జు రెజా పహ్లావి.. ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిరసనలు తెలపటం మాత్రమే కాకుం డా నగరాలను పూర్తిగా ఆక్రమించాలని సూచించారు.

కాగా, నిరసనకారులపై ప్రభుత్వం కూడా కఠినమైన అణచివేత చర్యలకు దిగుతోంది. ఒక్క టెహ్రాన్‌లోనే ప్రభుత్వ బలగాల కాల్పుల్లో 200 మంది మరణించారని ఓ వైద్యుడు సోషల్‌మీడియాలో వెల్లడించా రు. నిరసనల్లో పాల్గొనే వారిని దైవానికి శత్రువుగా భావించి మరణశిక్ష విధిస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ మొహమ్మద్ మొవాహెదీ ఆజాద్ హెచ్చరించారు.

## సిరియాపై అమెరికా ఆపరేషన్ హాక్ ఐ

**ఐసిస్ స్థావరాలపై ప్రతికార దాడులు**



సిరియాలోని ఐసిస్ స్థావరాలపై అమెరికా దాడులు చేపట్టింది. అమెరికా నిర్వహించిన ఈ భారీ దాడులు సిరియా అంతటా అనేక ఇస్లామిక్ స్టేట్ లక్ష్యాలను ఛేదించాయి. గత నెలలో ఐసిస్ చేసిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఒక పౌరుడు మృతి చెందారు. దీంతో అమెరికా వెంటనే ప్రతికార దాడులకు దిగింది. శనివారం ఆ దాడులకు కొనసాగింపును ప్రారంభించింది. ఐసిస్ ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడింది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించిన ఈ దాడులకు 'ఆపరేషన్ హాక్ ఐ' అని పేరు పెట్టారు. 2025, డిసెంబర్ 13న సిరియా, పాల్మిరాలో ఐసిస్ ఉగ్రవా దులు అమెరికా, సిరియా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులతో పాటు అమెరికాకు చెందిన ఓ ట్రాన్స్ లేటర్ మృతిచెందాడు. యూఎస్ ఈ ఘటనను తీవ్రంగా పరిగణించింది. డిసెంబర్ 19న ఆపరేషన్ హాక్‌ఐ పేరుతో ఐసిస్‌పై దాడులు నిర్వహించింది. ఆ సమయంలో జోర్డాన్‌తో కలిసి దాదాపు 70 ఐసిస్ స్థావరాలపై దాడులు చేసిం ది. తాజాగా అదే ఆపరేషన్‌కు కొనసాగింపుగా ప్రతీకార దాడులు నిర్వహించింది. దాదాపు 1000 మంది అమెరికా సైనికులు ఈ దాడుల్లో పాలు పంచుకుంటున్నట్టు సమాచారం. ఎవరైనా తమ సైనికులకు హాని తలపెడితే.. వారు చట్ట నుంచి తప్పించుకోవడా నికి ఎంత ప్రయత్నించినా సాధ్యం కాదని ట్రంప్ పరిపాలనా యంత్రాంగం ఓ హెచ్చరిక జారీ చేసింది.

## నీతులు ఆపు..మీ పని చూసుకోండి

***- ట్రంప్‌కు ఇరాన్ సుప్రీం ఖమేనీ వార్నింగ్***



ఇరాన్: ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇరాన్‌లో నిరసనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. రాజధాని టెహ్రాన్ సహా పలు నగరాల్లో ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి నిరసనలకు దిగుతు న్నారు. ఈ ఆందోళనపై చాలారోజుల తర్వాత ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ స్పందించారు. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించబో మంటూ ఆందోళనకారులను హెచ్చరించారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వార్నింగ్ ఇచ్చాడు. ఇరాన్ ఆందోళనలపై సోషల్ మీడియాలో స్పందిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. 'కొందరు మన దేశ వీధులను పాడుచేసి.. మరో దేశ అధ్యక్షుడిని సంతోషపెట్టడానికి ప్రయత్ని స్తున్నారు. అలాంటి వారి కోసం రోడ్డెక్కి దేశ పరువు తీయొద్దు. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని ఇస్లామిక్ రిపబ్లిక్ సహించబోదు. అలానే ఈ సమయంలో ఇరాన్ యువత ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఎలాంటి శత్రు వునైనా ఇరాన్ ఎదుర్కోగలుగుతుంది' అని ఖమేనీ అభిప్రా యపడ్డారు. ఇతర దేశాలకు నీతులు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టిపెట్టాలంటూ ఖమేనీ హితవు పలికారు. 'అహం కారంతో ఉన్న అమెరికా అధ్యక్షుడు ఓ విషయం తెలుసుకోవాలి. ఫారో, నిమ్రోద్, మహమ్మద్ రెజా వంటి ప్రపంచంలోని అహంకార నాయకులు తమ గర్వం పరాకాష్టకు చేరిన క్షణంలోనే పతనమయ్యారు. ట్రంప్ కూడా అదే గతి పడుతుంది'.. అని అయతొల్లా అలీ ఖమేనీ ఆ పోస్ట్‌లో రాశారు. మరోవైపు నిరసనలు తగ్గే సూచనలు కనిపించకపోవడంతో ఇరాన్‌లో మరింత కఠినమైన చర్యలు తప్పవని తెలుస్తోంది. శనివారం ఆ దేశ అటార్నీ జనరల్ మొహమ్మద్ మొవాహెది ఆజాద్ మీడియాతో



మాట్లాడుతూ నిరసనలలో పాల్గొనే ఎవరి నైనా శత్రువుగా పరిగణిస్తామని, అలాంటి వారికి మరణశిక్ష విధిస్తామని హెచ్చ రించారు. డిసెంబర్ 2026 ఆర్థిక బడ్జెట్‌పై ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. ఆర్థిక సంక్షోభంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, తారాస్థాయికి చేరుకున్న నిరుద్యోగ సమస్యతో పాటూ రాజకీయ స్వేచ్ఛకు భంగం కలగడంతో.. ఇరాన్ వ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. 2025 డిసెంబర్ 28న మొద లై.. ప్రస్తుతం 27 ప్రావిన్సుల్లో 250కి పైగా ప్రాంతాలకు నిరసనలు విస్తరించాయి.

## బంగ్లాదేశ్‌లో మరో హిందూ యువకుడి హత్య



ఢాకా: బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్యకు గురయ్యాడు. సునామ్‌గంజ్ జిల్లా భంగాడోహెూర్ గ్రామానికి చెందిన జోయ్ మహాపాత్రో అనే యువకుడిని అమిరుల్ ఇస్లాం అనే స్థానికుడు కొట్టి చంపాడు. మహాపాత్రోను గ్రామంలోని దుకాణానికి పిలిచి దాడికి పాల్పడటంతో పాటు విషం కూడా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రికి తరలించినా లాభం లేకపోయిం ది. ఇది కుట్ర ప్రకారం చేసిన హత్య అని, తమకు న్యాయం చేయాలని యువకుడి కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో గత 35 రోజుల్లో 11 మంది హిందువులు హత్యకు గురయ్యారు. గత నెలలో హిందువులపై 51 హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. బంగ్లాదేశ్‌లో హిందువులు హత్యకు గురవుతున్నా భారత్‌లో ఉన్న సెక్యులర్‌వాదం ముసుగువేసుకున్న వారి నోళ్లు మూతపడ్డాయని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. ఎవరో ఫెవికాల్ పెట్టి నోటిని మూసినట్లే ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

## అమెరికాలో కాల్పులు..ఆరుగురి మృతి

వాషింగ్టన్: అమెరికాలో మరోసారి సామూహి క కాల్పుల సంఘటన చోటు చేసుకుంది. మిస్సిసిపీలోని క్లే కౌంటీలో శుక్రవారం రాత్రి మూడు చోట్ల జరిగిన కాల్పుల్లో ఆరుగురు మరణించారు. ఓ అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పులు జరిగినట్టు క్లే కౌంటీ షరీఫ్ ఎడ్డీ స్కాట్ ప్రకటించినా ఇందుకుగల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. 20వేల జనాభా ఉండే ఈ కౌంటీలో 3 చోట్ల కాల్పులు జరగడంతో ఆందోళన నెలకొంది.



# చెలరేగిన విరాట్

**కివీస్‌తో తొలి వన్డేలో భారత్ విజయం - మూడు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యం**






టీమిండియా కొత్త ఏడాదిని ఘనంగా ఆరంభించింది. ఆదివారం వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో గెలుపు కోసం ఇరు జట్లూ తీవ్రంగా పోరాడాయి. అయితే, ఆఖరికి విజయం భారత్‌నే వరించింది. 301 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ 6 వికెట్లు కోల్పోయి 49 ఓవర్లలో ఛేధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి భారత్ దూసుకెళ్లింది.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది. కివీస్ బ్యాటర్లలో డార్లీ మిచెల్ (71 బంతుల్లో 84), డెవాన్ కాన్వే(56), హెన్రీ నికోల్స్(62) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధి కృష్ణ, హర్షిత్ రాణా తలా రెండు వికెట్లు సాధించారు. కుల్దీప్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టాడు.

**విరాట్ విధ్వంసం..**

అనంతరం భారీ లక్ష్య చేధనలో స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ శర్మ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ తన విశ్వరూపాన్ని చూపించాడు. తనదైన శైలిలో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఓ దశలో సునాయసంగా సెంచరీ మార్క్ ను అందుకునేలా కన్పించిన కోహ్లి.. ఓ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. కేవలం 7 పరుగుల దూరంలో సెంచరీ చేసే అవకాశాన్ని కింగ్ కోల్పోయాడు. కోహ్లి మొత్తంగా 91 బంతులు ఎదుర్కొన్న కోహ్లి.. 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 93 పరుగులు చేశాడు. అతడితో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్(56), వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(49) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు.

న్యూజిలాండ్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 39 ఓవర్లకు 234/2 స్కోరుతో ఉండగా క్రీజ్‌లో విరాట్ కోహ్లి సెంచరీకి చేరువలో ఉండగా చివరి 66 బంతుల్లో 67 పరుగులు అవసరం. చేతిలో ఇంకా 8 వికెట్లు ఉన్నాయి. భారత్ సునాయాసంగా గెలుస్తుందనుకున్న పరిస్థితిలో కివీస్ బౌలర్ జేమీసన్ విజృంభించాడు. ఒకే ఓవర్లో విరాట్, రవీంద్ర జడేజా (4)ను ఔట్ చేసి భారత అభిమానులను కాస్త టెన్షన్‌కు గురి చేశాడు. అయితే, హర్షిత్ రాణా (29), కేఎల్ రాహుల్ (29 నాటౌట్) దూకుడుగా ఆడి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పారు. వీరిద్దరూ కీలక సమయంలో పరుగులు రాబట్టారు. హర్షిత్ రాణా ఔటైన తర్వాత వాషింగ్టన్ సుందర్ (1నాటౌట్)తో కలిసి కేఎల్ ఇన్నింగ్సును ముందుకు తీసుకెళ్లాడు. బౌలింగ్ చేస్తూ గాయపడిన సుందర్ కివీస్ ఇన్నింగ్స్ 20వ ఓవర్ సమయంలోనే మైదానం వీడాడు. దీంతో బ్యాటింగ్‌కు వస్తాడా? లేదా? అనే అనుమానాలు తొలుత తలెత్తాయి. కానీ, అవసరమైన సమయంలో నొప్పితోనే సుందర్ వచ్చి ఆఖరి వరకూ క్రీజ్లో ఉండిపోయాడు. చివరి రెండు ఓవర్లలో 12 పరుగులు అవసరం కాగా.. 49వ ఓవర్లోనే కేఎల్ రాహుల్ 2 ఫోర్లు, సిక్స్ బాదేసి మ్యాచ్ను త్వరగా ముగించాడు. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ (26) రాణించాడు.

న్యూజిలాడ్ బౌలర్లలో కైల్ జేమీసన్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. ఆశోక్, క్లార్క్ తలా వికెట్ సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య రెండో వన్డే బుధవారం రాజ్‌కోట్ వేదికగా జరగనుంది.

**కోహ్లి అరుదైన ఘనత**

విరాట్ కోహ్లి అరుదైన ఘనతను సాధించాడు. న్యూజిలాండ్లో తొలి వన్డే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించిన విరాట్ (93) అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో అతి వేగంగా 28వేల పరుగుల మైలురాయిని అందుకొన్న బ్యాటర్‌గా రికార్డు నమోదు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి విరాట్ 557 మ్యాచుల్లో 624 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించడం గమనార్హం. కివీస్‌పై విరాట్ 42 పరుగులు చేసినప్పుడు.. ఇప్పటిదాకా రెండో స్థానంలో ఉన్న కుమార సంగక్కర (28,016)ను కోహ్లి అధిగమించాడు. ప్రస్తుతం కోహ్లి ఖాతాలో 28,068 పరుగులు ఉన్నాయి. ఇక అత్యధిక పరుగుల జాబితాలో సచిన్ (34,357) అగ్రస్థానంలో ఉన్నాడు.

# సోఫీ డివైన్ మెరుపులు

**- ఉత్కంఠ పోరులో ఢిల్లీపై గుజరాత్ గెలుపు**
**- మహిళల ప్రీమియర్ లీగ్**




మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)- 2026లో భాగంగా నవీ ముంబై వేదికగా ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ జెయింట్స్ విజయం సాధించింది. 4 పరుగుల తేడాతో గెలుపొందిన గుజరాత్ వరుసగా రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. 210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులకు పరిమితమైంది. ఓపెనర్ లిజెల్లే లీ (86; 54 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సులు), లారా వాల్వర్డ్ (77, 38 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులు) అర్ధ శతకాలతో అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ.. మిగతా బ్యాటర్లు తేలిపోవడంతో.. ఢిల్లీకి ఓటమి తప్పలేదు. 18, 19 ఓవర్లలో 41 పరుగులు సాధించి 203/3 స్కోరతో మంచి ఊపు మీదున్న ఢిల్లీ చివరి ఓవర్‌లో 7 పరుగులు చేయాల్సిన దశలో తడబడింది. ఆ ఓవర్లో సోఫీ డివైన్ అద్భుతంగా బౌలింగ్ చేసి 2 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసి గుజరాత్‌ను గెలిపించింది.

**గుజరాత్ బౌలర్లలో సోఫీ డివైన్, రాజేశ్వరి చెరో 2 వికెట్లు పడగొట్టగా, కష్వీ గౌతమ్ ఒక వికెట్ తీసింది.**

ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్లో గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు జూలు విదిల్చారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌటైంది. గుజరాత్ బ్యాటర్లలో ఓపెనర్ సోఫీ డివైన్ విధ్వంసం సృష్టించింది. తొలి ఓవర్ నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడింది. ఆమెను ఆపడం ఢిల్లీ బౌలర్ల తరం కాలేదు. 6 ఓవర్ వేసిన స్నేహ రాణా బౌలింగ్లో అయితే సోఫీ 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో ఏకంగా 32 పరుగులు సాధించింది. కేవలం 42 బంతులు మాత్రమే ఎదుర్కొన్న డివైన్..7 ఫోర్లు, 8 సిక్సులతో 95 పరుగులు చేసింది. ఆమెతో పాటు కెప్టెన్ గార్డనర్ 49 పరుగులతో రాణించింది.

**నందినీ శర్మ హ్యాట్రిక్..**

ఇక ఈ మ్యాచ్లో ఢిల్లీ పేసర్ నందిని శర్మ హ్యాట్రిక్ వికెట్లతో మెరిసింది. గుజరాత్ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ వేసిన నందిని బౌలింగ్లో రెండో బంతికి కశ్వి గౌతమ్ పెవిలియన్కు చేరింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన తనుజా సింగిల్ తీసి స్ట్రైక్ కనిక అహుజకు ఇచ్చింది. అయితే నాలుగో బంతికి కనిక స్టంపౌట్ కాగా.. ఐదో బంతికి గైక్వాడ్, ఆరో బంతికి రేణుకా సింగ్ క్లీన్ బౌల్డయ్యారు. దీంతో తొలి హ్యాట్రిక్ నందిని ఖాతాలో చేరింది. ఓవరాల్గా నందిని తన నాలుగు ఓవర్ల కోటాలో 33 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది. ఆమెతో పాటు శ్రీచరణి రెండు వికెట్లు సాధించింది.

# పంత్ స్థానంలో జురెల్





న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు టీమిండియా జట్టుకు రిషబ్ పంత్ దూరమయ్యాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఆకట్టుకోవడంతో జురెల్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఆదివారం అతడు జట్టులో చేరాడు. దీనిపై బీసీసీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం మధ్యాహ్నం వడోదరలోని బీసీఏ స్టేడియంలో ప్రాక్టీస్ సెషన్లో పంత్ ఉదర ప్రాంతంలో నొప్పి రావడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యాడు. వెంటనే అతడికి ఎంఆర్ ఐ స్కాన్ చేయించాం. అతడి ఆరోగ్య పరిస్థితిని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తోంది. అతడికి 'సైడ్ స్ట్రెయిన్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో పంత్‌ను ఈ వన్డే సిరీస్ నుంచి తప్పించామని తెలిపింది. ఇక పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ను జట్టులోకి తీసుకున్నట్లు బీసీసీఐ తెలిపింది. వెంటనే అతడు జట్టులో చేరినట్లు వెల్లడించింది. వన్డే జట్టులో అతడు రిజర్వ్ వికెట్ కీపర్‌గా ఉంటాడు.

# మంజ్రేకర్‌కు గిల్ కౌంటర్

మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్‌కు టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కౌంటర్ ఇచ్చాడు. విరాట్ కోహ్లి టెస్టులకు వీడ్కోలు పలికిన అంశంపై టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ చేసిన వ్యాఖ్యలపై గిల్ స్పందించాడు. ఇంగ్లండ్ స్టార్ జో రూట్ తన 41వ టెస్టు శతకం బాదిన నేపథ్యంలో, కోహ్లి టెస్టులకు గుడ్ బై చెప్పడాన్ని మంజ్రేకర్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. ముఖ్యంగా వన్డేలను 'సులువైన ఫార్మాట్‌గా అభివర్ణిస్తూ, లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం చేయకుండా కోహ్లి టెస్టుల నుంచి తప్పుకున్నాడని వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో వడోదరలో న్యూజిలాండ్‌తో తొలి వన్డేకు ముందు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ఈ విషయంపై మాట్లాడాడు. అతడిని 'వన్డేలు నిజంగానే ఈజీ ఫార్మాటేనా?' అని మీడియా ప్రశ్నించగా.. ఘాటుగా సమాధానం ఇచ్చాడు. 'ఏ ఫార్మాట్ కూడా ఈజీ కాదు. 2011 తర్వాత భారత్ వరల్డ్ కప్ గెలవలేదు. వన్డేలు అంత ఈజీనే అయితే ప్రతి రెండో ఎడిషన్‌లో మనమే వరల్డ్ కప్ గెలిచేవాళ్లం కదా. అలా మాట్లాడటం ఎవరికైనా సులువైన పనే. కానీ ఏ ఫార్మాట్‌లో అయినా విజయం సాధించాలంటే అపారమైన సహనం, పట్టుదల, మానసిక దృఢత్వం అవసరం. ఐసీసీ టోర్నమెంట్లు గెలవాలంటే ఈ లక్షణాలే కీలకమని గిల్ వ్యాఖ్యానించాడు.

చైతన్య రథం
సినిమా
సోమవారం 12 జనవరి 2026

# వినోదానికే పెద్దపీట




ఈ ఏడాది సంక్రాంతి బరిలో దిగుతున్న అన్ని చిత్రాలు ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించే విషయంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మొదటగా వచ్చిన ప్రభాస్ మూవీలోనూ కామెడీకి చోటుంది. చాలా ఏళ్ళ తర్వాత ప్రభాస్‌తో దర్శకుడు మారుతి కామెడీ చేయించాడు. ఇక చిరంజీవి, నయనతార జంటగా నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' మూవీలోనూ వినోదానికి పెద్ద పీట వేశారు. మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే ఫైట్స్ కూడా ఇందులో లేకపోలేదు.

13వ తేదీ వస్తున్న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా ట్రైలర్ లోనూ వినోదానికే అగ్రతాంబూలం ఇచ్చారు. తాజాగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' ట్రైలర్ కూడా అదే కోవలో ఉంది. ఈ రెండు సినిమాల ట్రైలర్ లోనూ కమెడియన్ సత్య డామినేషన్ కనిపిస్తోంది. అలానే రెండు సినిమాల్లోనూ ఇద్దరేసి హీరోయిన్లు ఉండటం మరో కామన్ థింగ్. ఇక పెళ్ళికి ఎదిగిన కొడుకు ఉన్న తండ్రి కూడా మళ్ళీ ప్రేమలో పడటం, పెళ్ళి చేసుకోవడం, పిల్లలను కనాలనుకోవడం వంటి కాన్సెప్ట్ తో ఇటీవల కొన్ని సినిమాలు వచ్చాయి. తాజా ట్రైలర్ చూస్తే 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలోనూ ఆ పాయింట్ కు ప్రాధాన్యం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇందులో శర్వా తండ్రిగా నరేష్ నటించాడు. ఆ మధ్య వచ్చిన 'ఈషా' మూవీలో ప్రధాన పాత్ర పోషించిన సిరి హన్మంతు ఇందులో నరేష్ భార్యగా నటించింది.

డిసెంబర్ లో వచ్చిన 'అఖండ'లో యాక్షన్ హీరోయిన్‌గా కనిపించిన సంయుక్త 'నారీ నారీ నడుమ మురారి'లో లవ్లీ మెచ్యూర్డ్ ఉమెన్ పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ఇక క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇన్నోసెంట్ గర్ల్‌గా సాక్షి వైద్య సైతం ఆకట్టుకుంటోంది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మించిన 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలో శ్రీవిష్ణు ప్రత్యేక పాత్ర పోషించబోతున్నాడు. కానీ ఆ పాత్రను మాత్రం ఈ ట్రైలర్ లో రివీల్ చేయలేదు. 14న వచ్చే నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సైతం వినోదాల విందునే వడ్డించబోతోందన్నది ఆ ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది. మొత్తం మీద ఈ ఏడాది సంక్రాంతి సినిమాలు ఆడియెన్స్‌కు నవ్వుల విందు అందించబోతున్నాయి.

# నా జీవితాన్ని మార్చిన వ్యక్తి సుకుమార్..



గంగోత్రి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన అల్లు అర్జున్‌కు మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా మాత్రం ఆర్య అనే చెప్పాలి. ఇక స్టార్ హీరోగా కొనసాగుతున్నా పాన్ ఇండియా లెవెల్ హీరోగా నిలబెట్టిన సినిమా మాత్రం 'పుష్ప' అనటంలో మరోమాట లేదు. ఇలాఈ రెండు సినిమాలతో అల్లు అర్జున్‌ని పెద్ద స్థాయిలో నిలబెట్టిన డైరెక్టర్ ఎవరంటే కచ్చితంగా సుకుమార్ పేరే చెప్పుకోవాలి. అందుకే సుకుమార్ అంటే అల్లు అర్జున్ కు అమితమైన ఇష్టం. సుకుమార్ 56 వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అభిమానులతో పాటు పలువురు స్టార్స్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. తాజాగా అల్లు అర్జున్ సైతం.. సుకుమార్‌కు బర్త్ డే విషెస్ చెబుతూ పుష్ప సమయంలో ఆయనతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేశాడు. తన జీవితాన్ని మార్చిన వ్యక్తి సుకుమార్ అని చెప్పుకొచ్చాడు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు, సుకుమార్ డార్లింగ్. ఈ రోజు నీకంటే నాకే చాలా ప్రత్యేకమైనది... ఎందుకంటే ఈ రోజు నా జీవితాన్ని మార్చేసింది. నా జీవితంలో నువ్వు ఉన్నందుకు నేను పొందే ఆనందాన్ని ఎన్ని పుట్టినరోజులకు శుభాకాంక్షలు చెప్పినా వ్యక్తపరచలేను' అంటూ చెప్పుకొచ్చాడు. బన్నీ – సుకుమార్ కలయికలో ఇప్పటికీ నాలుగు సినిమాలు వచ్చాయి. ఆర్య, ఆర్య 2, పుష్ప, పుష్ప 2. ఇక త్వరలోనే పుష్ప 3 కూడా మొదలు కానుందని తెలుస్తోంది. వీరిద్దరి బంధం ఇలానే కలకాలం కొనసాగాలని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# బతకండి..బతకనీయండి!



ఇటీవల కాలంలో తెలుగు చిత్ర పరిశ్రమను తీవ్రంగా వేధిస్తున్న సమస్యల్లో ఫేక్ రివ్యూలు ఒకటి. పైగా సామాజిక మాధ్యమాల వేదికగా వాటిని విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు. దీనికి తోడు బుక్ మై షోలోనూ నెగెటివ్ రేటింగ్స్ ఇస్తున్నారు. దీనిపై పలువురు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు బుక్ మై షో తన వెబ్‌సైట్‌లో సినిమాలకు రేటింగ్స్, రివ్యూలను తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై కథనాయకుడు విజయ్ దేవరకొండ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ చర్య తనకు సంతోషాన్ని ఇచ్చినా, కొంత బాధనూ కలిగిస్తోందని అభిప్రాయపడ్డారు. బుక్ మై షోలో ఇలా చూడటం ఒక రకంగా సంతోషంగా, మరో రకంగా బాధగానూ ఉంది. ఈ చర్యతో చాలా మంది కష్టం, కలలు, డబ్బును కాపాడుకునేందుకు దారి కనపడింది. ఇక విచారించాల్సిన విషయం ఏంటంటే, మన సొంత వాళ్లే ఇలాంటి సమస్యలు సృష్టిస్తున్నారు. 'బతకండి. బతకనీయండి' అనే నినాదం ఏమైంది? అందరూ కలిసి ఎదగాలనే భావన ఎక్కడికి వెళ్లింది? 'డియర్ కామ్రేడ్' మూవీ సమయంలో వ్యవస్థీకృతమైన రాజకీయాలతో కూడిన ఇలాంటి దాడులు చూసి షాకయ్యా. నేను మాట్లాడిన ప్రతిసారి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు అయింది. పైగా ఒక మంచి సినిమాను ఎవరూ ఆపలేరని నాకే చెప్పేవారు. నాతో పని చేసిన దర్శకులు, నిర్మాతలకు కూడా ఈ సమస్య తీవ్రత అర్థమైందని విజయ్ అన్నాడు. సినిమాలపై రివ్యూలు రావటం సహజమే. కానీ ఒక దురుద్దేశంతో, పనిగట్టుకుని నెగెటివ్ ప్రచారం చేయటం మాత్రం ఘోరమని ఆవేదనగా చెప్పాడు.

# 14న కార్తి సినిమా విడుదల



ఎప్పుడూ లేనంతగా ఈ పొంగల్ తమిళ ఫిల్మ్ ఇండస్ట్రీ వార్తల్లో నిలిచింది. సెన్సార్ సమస్య కారణంగా విజయ్ 'జన నాయగన్ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఇక శివ కార్తికేయన్ 'పరాశక్తి'కి కూడా చివరి నిమిషంలో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది. అయితే, పండగకు ఒకే ఒక సినిమా రావడంతో అక్కడి బాక్సాఫీస్ వద్ద భారీగానే ఖాళీ ఏర్పడింది. దానిని భర్తీ చేయడానికా అన్నట్లుగా కార్తి సినిమాకు లైన్ క్లియర్ అయింది. ఆయన కథనాయకుడిగా నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'వా వాతియార్'. కృతిశెట్టి కథనాయిక. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ సినిమా డిసెంబరు 12న విడుదల కావాలి. కానీ, ఆర్థికపరమైన కారణాలతో వాయిదా పడింది. ఇప్పుడు అవి సమసిపోవడంతో జనవరి 14న 'వా వాతియార్'ను విడుదల చేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ ప్రకటించింది. గత నెలలో తెలుగులోనూ 'అన్నగారు వస్తున్నారు' టైటిల్‌తో విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. మరి ఇప్పుడు తెలుగులో వస్తుందా? లేదా? అన్నది తెలియదు. సమాజానికి ఒక రియల్ హీరో అవసరమైనప్పుడల్లా అన్నగారిలా వచ్చే ఓ పోలీసు కథే ఈ చిత్రమని ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. యాక్షన్, కామెడీ కథతో రూపొందిన ఈ సినిమాలో కార్తి పోలీసు అధికారిగా కనిపించనున్నారు.

# తాతయ్య పేరు నిలబెడతా..



తాతయ్య పేరు నిలబెట్టటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు సూపర్‌స్టార్ కృష్ణ మనవడు ఘట్టమనేని జయకృష్ణ అన్నాడు. ఆదివారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో కృష్ణ విగ్రహాన్ని పద్మాలయా సంస్థ అధినేత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, జయకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ తాతయ్య ఎప్పుడూ నా పక్కనే ఉన్నట్టు అనిపిస్తుంటుంది. ఇప్పుడు కూడా ఆయన ఇక్కడే ఉన్నట్టుంది.. నేనేం చేయకపోయినా మీరు నన్ను అభిమానిస్తున్నారంటే అది సూపర్‌స్టార్ కృష్ణ వల్లే. ఆయన గర్వపడేలా ఉండటమే నా జీవిత లక్ష్యం. నా జీవితంలో మరో ముఖ్యమైన వ్యక్తి మా బాబాయి మహేష్ బాబు. ఆయన సినిమాలు చూస్తూ పెరిగా. ఆయనకు నేను వీరాభిమానిని. బాబాయిని లాంచ్ చేసిన అశ్వనీదత్ నన్ను నమ్మి లాంచ్ చేయడం సంతోషంగా ఉందన్నాడు. తాను హీరోగా అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస్ మంగాపురం' చిత్రం తెరకెక్కుతున్నట్లు జయకృష్ణ తెలిపారు.

# జన నాయగన్.. మొదట నన్నే చేయమన్నారు



టాలీవుడ్ లో పరాజయమే ఎరుగని దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. పటాస్ దగ్గర నుంచి సంక్రాంతికి వస్తున్నాం వరకు విజయాలను మాత్రమే అందుకున్నాడు. ఇక ప్రస్తుతం ఆ విజయ పరంపరను కొనసాగించడానికి మన శంకరవరప్రసాద్ గారు సినిమాతో రాబోతున్నాడు. మెగాస్టార్ చిరంజీవి, నయనతార జంటగా నటించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన సాంగ్స్, ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇప్పటికే ఈ సినిమాపై పాజిటివ్ టాక్ కూడా క్రియేట్ అయ్యింది.

ఇక మన శంకరవరప్రసాద్ గారు సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి.. తమిళ దళపతి విజయ్ 'జన నాయగన్' సినిమా గురించి మాట్లాడాడు. అనిల్ దర్శకత్వంలో తెరకెక్కిన భగవంత్ కేసరి సినిమాకు రీమేక్ గానే జన నాయగన్ తెరకెక్కింది. కోలీవుడ్ నేటివిటీకి తగ్గట్లు ఈ కథలో కొన్ని మార్పులు చేర్పులు చేశారు. ఇక అన్ని బావుండి ఉంటే జన నాయగన్ ఈ నెల 9న రిలీజ్ అయ్యి ఉండేది. కానీ, సెన్సార్ సమస్యల వలన ఈ సినిమా వాయిదా పడింది.

భగవంత్ కేసరి సినిమానే జన నాయకుడుగా తెరకెక్కించటంపై మీ అభిప్రాయం ఏంటి అన్న ప్రశ్నకు అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. కచ్చితంగా విజయ్ చివరి చిత్రం ఎప్పుడు వచ్చినా రికార్డులు షేక్ అవుతాయన్నాడు. మొదట.. విజయ్ ఈ సినిమాకు నన్నే డైరెక్ట్ చేయమని అడిగాడు. కానీ, నేను ఏదైనా స్ట్రెయిట్ సబ్జెక్టు చేస్తానని చెప్పాను. అంటే పర్సనల్‌గా విజయ్ చివరి చిత్రం.. రీమేక్ అంటే ఎలా ఉంటుందో అని భయపడ్డాను. అందుకని నేను ధైర్యం చేయలేదు. విజయ్‌కి మాత్రం ఈ సినిమా బాగా నచ్చింది. కొన్ని ఎలిమెంట్స్ బాగా బాగా నచ్చాయి. అందుకే ఆయన పట్టుబట్టి చేశారు. చాలామంది రీమేక్ ఎందుకు అన్నా కూడా ఏదో ఉందని నమ్మాడు. భగవంత్ కేసరి మూవీ ఆత్మను తీసుకుని అక్కడి నేటివిటీకి అనుగుణంగా మార్పులు చేసుకుని ఉంటారు. బహుశా ఓపెనింగ్ సీన్స్, ఇంటర్వెల్ ఇలా కొన్ని పార్టు యథాతథంగా తీసి ఉండవచ్చు. మిగిలినదంతా మార్చి ఉంటారు. విలన్ ట్రాక్ మొత్తం మారిపోయినట్లు కనిపిస్తోంది. రోబోట్స్ కూడా ఉన్నాయి. సైన్స్ ఫిక్షన్ జోడించినట్లు తెలుస్తోంది. 'భగవంత్ కేసరి' కంటెంట్ విజయ్‌కి బాగా నచ్చింది. ఎవరేమనుకున్నా.. ఎవరెంత అనుకున్నా సినిమాలో సోల్ బాగుంటుంది. దానికి విజయ్ నటన మరింత బలమవుతుంది. రీమేక్ అనుకున్నప్పుడు ఎవరు తీసినా, అలాగే తీయాలి. గతంలో రీమేక్స్ అన్నీ అలా తీసినవే కాదా? కరోనా తర్వాత రీమేక్స్ తగ్గాయి. అసలు రీమేక్ అంటే ఏంటి? ఒక భాషలో తీసిన సినిమాను మరో భాషలో తీయడమే కదా! వాళ్లు రీమేక్ అని చెప్పకపోవడానికి కారణం దాని చుట్టూ మరిన్ని విమర్శలు ఎదురవుతాయని భావించి ఉండవచ్చు. తమిళ ప్రేక్షకులకు ఇది కొత్త సబ్జెక్ట్. అక్కడి వాళ్లందరూ వచ్చి 'భగవంత్ కేసరి' చూడలేదు కదా! హిందీలో 'దబాంగ్'ను తెలుగులో 'గబ్బర్ సింగ్‌గా మార్చి బాగా తీశారు. మంచి హిట్ కూడా అయింది. ఒక కథకు అక్కడి హీరో బలాలు యాడ్ అయితే, సినిమా మరోలా ఉంటుంది. ఇది విజయ్‌కి మంచి వీడ్కోలు సినిమా అవ్వాలని కోరుకుంటున్నా..అని అనిల్ రావిపూడి అన్నారు.